


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు.

ధర్మానికి, సుపరిపాలనకు ప్రతీకగా నిలిచిన ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడు శ్రీరాముడు.
ఆయన అవతరించిన రోజు, ఆయన కళ్యాణం జరిగిన రోజు మనం శ్రీరామనవమి వేడుకలను జరుపుకుంటాం.
శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన. అలాంటి రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి.
శ్రీరామచంద్రమూర్తి సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శ జీవితం గడపాలని, మీకు మీ కుటుంబానికి ఆ శ్రీరాముడి కృపాకటాక్షం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...


**నారా చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి వర్యులు

# శ్రీరామ నవమి
## శుభాకాంక్షలు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# అమరావతికి చట్టబద్ధత

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం
- ఉద్యోగాల కేటాయింపునకు ఆమోదం
- సింగిల్ టైంలో పన్ను సెటిల్‌మెంట్లు
- పీఎన్‌జీ కనెక్షన్ల పెంపునకు నిర్ణయం
- వడ్డెరలకు ఖనిజ లీజులు
- జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునీకరణ
- రాజధాని చరిత్రను ప్రజలకు చెప్పాలన్న సీఎం చంద్రబాబు

2


## వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు కేబినెట్ నిర్ణయం

మరో యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేష్

2

## పరిహారం రూ.5 లక్షలు

- బాధిత కుటుంబాలకు సాయం ప్రకటించిన ముఖ్యమంత్రి
- మర్కాపురం ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- ప్రధాని మోదీ సంతాపం: రూ.2 లక్షల పరిహారం ప్రకటన
- రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చ.. లోకేష్, మంత్రులు తీవ్ర సంతాపం



3



రాష్ట్ర ప్రజలకు

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.."ధర్మానికి, సుపరిపాలనకు ప్రతీకగా నిలిచిన ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడు శ్రీరాముడు. ఆయన అవతరించిన రోజు, ఆయన కళ్యాణం జరిగిన రోజు మనం శ్రీరామనవమి వేడుకలను జరుపుకుంటాం. శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన. అలాంటి రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. శ్రీరామచంద్రమూర్తి సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శ జీవితం గడపాలని, మీకు మీ కుటుంబానికి ఆ శ్రీరాముడి కృపాకటాక్షం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.



అమరావతికి చట్టబద్ధత కోసమే

## ప్రత్యేక అసెంబ్లీ

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

- వివరాలు 6 లో..




ప్రజాహృదిలో

## ఎన్టీఆర్ పదిలం

- ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు పాలన
- పెద్దఎత్తున పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ
- మూడోరోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

4



అమరావతిపై

## డ్రామాలు ఆపండి

- తీర్మానంపై అసెంబ్లీలో చర్చిద్దాం.. రండి
- రైతుల గుండెలపై తన్నిన రోజులు మరిచిపోలేదు
- జగన్‌రెడ్డిపై మంత్రి కొల్లు ఫైర్

8



చంద్రబాబు సీఎం అయ్యాకే

## స్టీల్‌ప్లాంట్‌కు ఆమోదం

- అతిపెద్ద విజయం ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్
- శంకుస్థాపన కాగానే క్రెడిట్ చోరీనా
- జగన్‌పై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి ఫైర్

9






# అమరావతికి చట్టబద్ధత

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రిమండలి సమావేశమైంది. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తువరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. మంత్రిమండలి ఆమోదించిన సమావేశ వివరాలను సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి బ్రీఫింగ్ ఇచ్చారు. సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### ఉద్యోగాల కేటాయింపునకు ఆమోదం

ఇక న్యాయ వ్యవస్థ బలోపేతానికి హైకోర్టు సూచనల మేరకు 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1730 ఉద్యోగాల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నియామకాలను జాబ్ క్యాలెండర్‌లో చేర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వడ్డెర సొసైటీలకు 15 శాతం క్వారీ లీజులు కేటాయిస్తూ, సీనరేజీపై 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. కుప్పంలో మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో సిబ్బంది నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం
- ఉద్యోగాల కేటాయింపునకు ఆమోదం
- సింగిల్ టైంలో పన్ను సెటిల్‌మెంట్లు
- పీఎన్‌జీ కనెక్షన్ల పెంపునకు నిర్ణయం
- వడ్డెరలకు ఖనిజ లీజులు
- జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునీకరణ
- రాజధాని చరిత్రను ప్రజలకు చెప్పాలన్న సీఎం చంద్రబాబు



### సింగిల్ టైం సెటిల్‌మెంట్

పట్టణాల్లో పెండింగ్ పన్ను బకాయిల పరిష్కారానికి సింగిల్ టైం సెటిల్‌మెంట్ విధానానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పునరావాస భూముల విలువ పెంపుతోపాటు, ఎకరాకు పరిహారం రూ.10 లక్షలనుంచి రూ.12 లక్షలకు పెంచారు. ఇందుకు రూ.565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అలాగే పోలవరం లిఫ్ట్ స్కీమ్ పనుల కొనసాగింపుకు అనుమతి ఇచ్చిన మంత్రివర్గం, కర్నూలు జిల్లా గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేసింది.

### పీఎన్‌జీ కనెక్షన్లు పెంపు

పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్‌జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

### అగ్ని ప్రమాదాలపై విచారణ

ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు.

### కేబినెట్‌లోని ముఖ్య నిర్ణయాలు:

- రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు కేటాయింపులపై చర్చ
- ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ
- కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ
- జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం
- ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయం.

కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. శనివారం అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్ స్టేషన్లవద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్ శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితుల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు కేబినెట్ నిర్ణయం

### మరో యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా సాకారం చేస్తున్నారు యువనేత నారా లోకేష్. తాము కులవృత్తి చేసుకుని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర సమయంలో వడ్డెర సోదరులు మంత్రి లోకేష్‌కు విన్నవించారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం వడ్డెరలకు మైనింగ్ లీజులు కేటాయించే అంశాన్ని మంత్రి లోకేష్ తాజాగా కేబినెట్ ముందుకు తెచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే ప్రభుత్వం జీవో జారీ చేయనుంది. యువగళం పాదయాత్ర సమయంలో యువనేత లోకేష్ ప్రతిరోజూ వివిధ సామాజిక వర్గాల ప్రజలతో సమావేశమై వారి మనోగతాన్ని తెలుసుకున్నారు. ఆ సమయంలో వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుంటున్నారు. గత వైసీపీ వివిధ సామాజికవర్గాలను కేవలం ఎన్నికల్లో ఓట్లకోసం మాత్రమే ఉపయోగించుకొని, అవసరం తీరాక గాలికొదిలేసింది. అటువంటి ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలుకుతూ వివిధ సామాజిక వర్గాల మనోభీష్టాన్ని నెరవేరుస్తున్నారు రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్.



# పరిహారం రూ.5 లక్షలు

- బాధిత కుటుంబాలకు సాయం ప్రకటించిన ముఖ్యమంత్రి
- మర్కాపురం ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- ప్రధాని మోదీ సంతాపం: రూ.2 లక్షల పరిహారం ప్రకటన
- రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చ.. లోకేష్, మంత్రులు తీవ్ర సంతాపం




అమరావతి (చైతన్య రథం): మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోన్న వారికి రూ.2 లక్షల చొప్పున సాయం అందించాలని సూచించారు. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ఏపీ క్యాబినెట్లో చర్చ జరిగింది. మృతులకు మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణతోపాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ, పోలీసు, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రణాళికలు అమలు చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. రాయవరం ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.







## ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి



తొలుత ప్రమాద ఘటన వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్‌నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు వెళుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో 20మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని మోదీ సంతాపం.. పరిహారం ప్రకటన

మార్కాపురం సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

## తీవ్ర బాధాకరం: లోకేష్



మార్కాపురం జిల్లా రాయవరంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "టిప్పర్– ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలవడం బాధాకరం. క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. మృతుల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటాం. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా"నని పేర్కొన్నారు.



# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం





- దేశంలోనే తొలిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు
- ఆయన స్ఫూర్తితో సీఎం చంద్రబాబు పాలన
- సమగ్ర ప్రణాళికతో ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం
- పెద్దఎత్తున పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ
- మూడోరోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి
- రామకుప్పం, మణేంద్రంలో విగ్రహాల ఆవిష్కరణ
- భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు

కుప్పం(చైతన్యరథం): సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించారు.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.. విగ్రహాలను ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగురోజుల పర్యటనలో భాగంగా మూడో రోజు భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శాంతిపురం మండలం శివపురంలోని నివాసంలో స్థానిక నేతలతో నారా భువనేశ్వరి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం శాంతిపురంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించారు. రామకుప్పం, మణేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. రామకుప్పంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామకుప్పం మండలం బల్ల గ్రామంలో మహిళలతో సమావేశమయ్యారు. ఆ తర్వాత రామకుప్పంలో టీడీపీ కార్యకర్త ముజాహిద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి రామకుప్పంమండలం గోవిందపల్లి గ్రామానికి వెళ్లి ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

## ఎన్టీఆర్ హయాంలో మహిళాభ్యున్నతికి బాటలు

కుప్పం నియోజకవర్గం రామకుప్పంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో కిలోమీటరు మేర వారితో పాటే భువనేశ్వరి కలిసి నడిచారు. విగ్రహావిష్కరణ అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావి స్తున్నాను. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారు. పేదలకు పట్టె డన్నం పెట్టేందుకు రూ.2కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. రిజర్వేషన్లు కల్పించారు. ప్రత్యేకంగా మహిళల కోసం పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. డ్వాక్రా స్థాపించి మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు.

పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. పరి శ్రమల రాకతో కుప్పానికి మహర్దశ పట్టబో తోందని, అన్ని రంగాల్లో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దిష్ట ప్రణాళికలు రూపొం దించారని తెలిపారు. అనంతరం రామ కుప్పంలో అంబేద్కర్ విగ్రహా నికి భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

రామకుప్పం మండలం బల్ల గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర, స్వర్ణ కుప్పం లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబ డులు రావడం చంద్రబాబు సమర్థ నాయకత్వానికి నిదర్శనం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అనకాపల్లి జిల్లాలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాట వుతున్నాయి. చంద్రబాబును 8 సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం. కుప్పానికి పరిశ్రమల రాకతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం చేస్తున్నారు.దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు సంజీవని ప్రాజెక్టు తెచ్చారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చారు. డ్వాక్రా స్థాపించి మహిళలకు ఆర్థిక భద్రత కల్పించారు. కుప్పంలో ఎలిప్ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. చంద్రబాబుకి ప్రజలే ముఖ్యమని, సాయం కోసం వచ్చిన వారు ఏ పార్టీ అని ఆలోచించ రని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.



చైతన్యరథం






# శాంతిపురంలో అన్న క్యాంటీన్

- ప్రారంభించిన నారా భువనేశ్వరి
- శివపురంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్
- ఐటీడీపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ
- మూడోరోజు కుప్పం పర్యటన

కుప్పం(చైతన్యరథం): యోజకవర్గ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి గురువారం శాంతిపురంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం శాంతిపురం మండలం శివపురంలోని నివాసంలో స్థానిక నేతల తో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. నేతలతో కలిసి అల్పా హారం తీసుకున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబసభ్యులను పరామర్శించారు. శాంతిపురం మండలం సొన్నేగానిపల్లిలోని రవి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రవి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

























# రైతన్నల సంక్షేమమే లక్ష్యం..

# మరింత అంకితభావంతో పనిచేస్తా







- ప్రజాభివృద్ధే లక్ష్యంగా సుదీర్ఘ సేవ...
- అచ్చెన్నపై సీఎం ప్రశంసల వర్షం
- చంద్రబాబు, లోకేష్ సమక్షంలో అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు
- సీఎం చంద్రబాబు ఆశీస్సులు మరింత బాధ్యతను పెంచాయన్న అచ్చెన్న

అమరావతి, మార్చి 26: వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమన్నారు.

వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## నటసింహం బాలయ్యకు అవార్డ్

**నందమూరి రామకృష్ణ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): ఢిల్లీలో ముఖ్యమంత్రి రేఖాగుప్తా చేతులమీదుగా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో లైఫ్‌టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న అన్నయ్య, నటసింహం నందమూరి బాలకృష్ణకు నందమూరి రామకృష్ణ అభినందనలు తెలిపారు. కళా మతల్లి గర్వపడే విధంగా అటు సేవారంగం, ఇటు సినీరంగం, రాజకీయ రంగంలో తనదంటూ ముద్రవేసుకున్నారు. సినీ నటు డిగా, సమాజ సేవకుడిగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు గౌరవ మైలురాయి. దశాబ్దాల మీ ప్రయాణానికి, అచంచలమైన కృషికి, భారతీయ సినీ పరిశ్రమకు మీరు చేసిన అమోఘ సేవలకు నిజమైన గుర్తింపు అని కొనియాడారు. తల్లిదండ్రుల ఆశీస్సులతో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను ఎదగాలని, మరెందరికో ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

**అమరావతికి చట్టబద్ధత కోసమే**

## ప్రత్యేక అసెంబ్లీ సమావేశం

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



*అమరావతి(చైతన్యరథం): రాజధానిగా అమరావతికి పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. రాజధాని అమరావతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. గురువారం వెలగపూడిలోని సచివాల యంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మార్చి 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగ నుందని చెప్పారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటివరకు చట్టపరమైన స్పష్టత లేదని పేర్కొన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. విజయవాడ – అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పీకర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమో దించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉందన్నారు. ఏప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ చేసే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ తెలిపారు. ఈ చట్టం పూర్తి అయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరుగుతుందని వివరించారు.*

## ఆలయాల్లో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**- గడువులోగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలి**

**- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



అమరావతి(చైతన్యరథం): తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆ శాఖ సెక్రటరీ హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, చీఫ్ ఇంజినీర్ శేఖర్‌లతో కలిసి శాఖ పరిధిలో జరు గుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆలయాల పునర్నిర్మాణం, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విడుదల చేయనున్న సిజిఎఫ్ నిధులు, ఆలయాల్లో నిర్వహిస్తున్న ధూపదీప నైవేద్య పథకం అమలు స్థితి వంటి అంశాలపై సమగ్రంగా చర్చిం చారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే రానున్న పుష్కరాలు దృష్ట్యా ఆలయాల పరిసరాలలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు ఉన్నతస్థాయి వైద్యం

**మార్కాపురం ప్రమాదంపై అధికారులతో వైద్య మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిల కడగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బస్సు ప్రమాదంపై గురువారం రాత్రి ప్రకాశం, మార్కాపురం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు టి.వెంకటేశ్వరు, టి.వాణిశ్రీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పద్మావతి, డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రఘునందన్, ఒంగోలు జీజీహెచ్ వైద్యులు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఒంగోలు, మార్కాపురం సర్వజన అసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 28 మందిలో ముగ్గురు డిశ్చార్జి (ఒంగోలు జీజీహెచ్ నుంచి) అయ్యారని తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ అసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. వీరందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఉన్న త వైద్యాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. వైద్యుల సూచన లు అనుసరించి మాత్రమే క్షతగాత్రులను డిశ్చార్జి చేస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 14 మందిని, సాయంత్రం మరో ఇద్దరిని మార్కాపురం జీజీహెచ్ నుంచి ఒంగోలు జీజీహెచ్‌కు పంపించిన ట్లు వెల్లడించారు. చికిత్సతో నలుగురు పూర్తిగా కోలుకున్నారని ఒంగోలు జీజీహెచ్ వైద్యులు వెల్లడించారు. ఒకరికి 25% వరకు కాలిన గాయాలైనట్లు చెప్పారు. వేకువజామున ప్రమాద జరిగిన కాసేపటికే క్షతగాత్రులను 108 అంబులెన్సుల ద్వారా మార్కాపు రం అసుపత్రికి తరలించి సత్వర చికిత్స అందించడంతో క్షతగా త్రులు త్వరగా కోలుకోవడానికి వీలు ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నతస్థాయి వైద్యం అందించాలని ఆదేశించారు. మరోవైపు జిల్లా కలెక్టర్ రాజబాబు కూడా వైద్యులు, అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ తగిన ఆదేశాలిచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం వాటిని మార్కాపురం జీజీహెచ్‌లోని శవాగారంలో భద్రపరిచారు. సేకరించిన నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. అలాగే వారి రక్త సంబంధీకుల నుంచి సేకరించిన నమూనాలను సైతం పరీక్షిస్తున్నారు. వచ్చిన రిపోర్టులకు అనుగుణంగా మృతదేహాలు అప్పగింత జరుగుతుంది.

చైతన్యరథం

## టీడీపీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు

**పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. కార్యకర్తలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాల పై అవగాహన కల్పించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## తాప్సీ ఉపాధ్యాయకి మంత్రి అభినందన



అమరావతి (చైతన్యరథం): వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం సచివాలయంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య చైతన్యం కోసం కృషి చేస్తున్న యువతి తాప్సీ ఉపాధ్యాయను సత్కరించి అభినందించారు. మీరట్ (ఉత్తరప్రదేశ్) నుంచి "మిషన్ హెల్దీ భారత్ – ఒబేసిటీ ముక్త్ భారత్" బైక్‌పై యాత్ర మార్చి 9, 2025న ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 17,400 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేశారు. ఇప్పటివరకు 500 విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్యంగా పెట్టుకున్న 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలను విజయ వంతంగా పూర్తి చేసినట్లు మంత్రికి ఆమె వివరించారు. "సేవ్ ది నేషన్ – స్వస్థ భారత్" అనే లక్ష్యంతో బైక్‌పై దేశమంతా పర్యటిస్తున్న ఈ యాత్ర మంచి రీతిలో కొనసాగాలని, యువత, ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం మరింత పెరగాలని సత్యకుమార్ ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దేశం మొత్తం ఆరోగ్యవంతమైన భారత్‌గా మారుతుందనే విశ్వాసం తనకు ఉందని మంత్రి తెలిపారు.

# మిషన్ హెల్దీ యాత్ర యువతకు స్ఫూర్తి

**యంగ్ బైకర్ తాప్సీకి పవన్ అభినందన**



అమరావతి(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మేరఠ్‌కు చెందిన 23 ఏళ్ల యంగ్ బైకర్ తాప్సీ ఉపాధ్యాయ గురువారం మంగళగిరి క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒబేసిటీ ముక్త్ భారత్ – మిషన్ హెల్దీ భారత్ పేరిట ఆమె చేపట్టిన బైక్ యాత్ర వివరాలను ఆయనతో పంచుకున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు మార్చి 9, 2025న మేరఠ్‌లో బైక్ యాత్ర ప్రారంభించినట్లు తాప్సీ ఉపాధ్యాయ తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 17,400 కిలోమీటర్ల ప్రయాణించి, 500పైగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడిం చారు. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో యాత్ర విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన 12 రాష్ట్రాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా బుల్లెట్ పై సోలోగా ప్రయాణిస్తూ ప్రజారోగ్యంపై అవగాహన కల్పిస్తున్న తాప్సీ ఉపాధ్యాయను పవన్‌కళ్యాణ్ సత్కరించారు. ఆమె యాత్ర చాలామంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని అభిలషించారు. మిషన్ హెల్దీ భారత్ లక్ష్యంతో ఆమె చేపట్టిన సాహసోపేత యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

- ఆర్థిక, సామాజిక భరోసా లక్ష్యం
- సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం
- సీనరేజీలో 50 శాతం మినహాయింపు
- బిల్లుకు క్యాబినెట్‌లో ఆమోదం
- ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయిం పుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వివరించారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నేతృత్వం లో గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలో మంత్రి మండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. మాటల నిలబెట్టుకున్నందు కు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవ ప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్‌కు అప్పట్లో వినతి పత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించా లని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్‌లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని ఆక్రమించారు

- ప్రేమ ముసుగులో కిరాతకం..బెదిరింపులు
- ఆర్టీసీ కండక్టర్‌పై ఫోర్జరీ సంతకాలతో అక్రమ కేసు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు

మంగళగిరి(చైతన్యరథం): ప్రభుత్వం 1998లో కేటాయించిన ప్లాట్‌లో కట్టుకున్న ఇంటిని ఆక్రమించారని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం ముసునూరు గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి గోడు వెళ్లబోసుకున్నారు. అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షు డు పూల నాగరాజు, ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ సమస్యను వివరిస్తూ ప్రభుత్వం తమకు 1998లో కేటాయించిన ప్లాట్ నెం.13 (ఆర్‌సీ‌తం 606/ 98)లో నిర్మించుకున్న ఇంటిని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ పలుకుబడి ఉన్న వారు కబ్జా చేశారు. బాపనపల్లి ఆదిలక్ష్మమ్మ, రియల్ ఎస్టేట్ వ్యాపారి శీనయ్య మరికొందరు కలిసి రెవెన్యూ, హౌసింగ్ అధికారుల సహకారంతో తప్పుడు పన్ను రశీదులు సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించారు. భర్త మరణం తర్వాత బతుకుదెరువు కోసం గ్రామం విడిచి వెళ్లిన సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి సామాన్లను బయట పారేసి ఇల్లు ఆక్రమించారు. వారిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

**ప్రేమ పేరుతో నమ్మించి మోసం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పాశర్ల పూడి గ్రామానికి చెందిన నాగలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. భర్తతో విభేదాలు కారణంతో విడిపోయిన సమయంలో విశ్వేశ్వరపురం గ్రామానికి చెందిన గుబ్బల లాలూ కిశోర్ పరిచ యమయ్యాడు. ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటానని నమ్మించా డు. రెండు సార్లు అబార్షన్ చేయించాడు. కిశోర్ ఇంటికి వెళ్లి అడిగితే డబ్బు తీసుకుని వెళ్లిపో.. లేదంటే నీ సంగతి చూస్తామని బెదిరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



**భూమి సమస్యను పరిష్కరించండి**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిపురపల్లి గ్రామానికి చెందిన ఏనుగుపల్లి సాంబమూర్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో 1975లో ప్రభుత్వం సర్వే నెం. 68లో సుమారు 1.30 ఎకరాల భూమిని తమ తండ్రి వెంగన్నకి సాగు కోసం ఇచ్చింది. తండ్రి మరణం తర్వాత గత 30ఏళ్లుగా తాను ఆ భూమిలోనే పంట పండిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను.

ఇన్నాళ్లూ సాగులో ఉన్న భూమి వద్దకు ఇటీవల సీతానగరం తహశీల్దార్ వచ్చి "ఇక్కడ పంట పండించ కూడదని హెచ్చరించారు. తమకు ఆ భూమి తప్ప వేరే ఆధార మే లేదు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**పట్టా మంజూరులో కాలయాపన**

విజయనగరం జిల్లా గరివిడికి చెందిన సంతోష్‌కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..భారత సైన్యంలో సేవలు అందించి రిటైర్ అయిన తనకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విజయనగరం జిల్లా మెంటాడ మండలం, లోతుగెడ్డ గ్రామంలో సర్వే నెం.26పీలో 28 ఫిబ్రవరి 2022న ప్రభుత్వం 'డి' పట్టా మంజూరు చేసింది.

గతంలో పనిచేసిన తహసీల్దారుపై ఉన్న కొన్ని ఆరోపణల కారణంగా బొబ్బిలి ఆర్డీవో అప్పట్లో ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తూ మెమో ఇచ్చారు. జూన్ 2023లో ఆర్డీవో ఈ ఫైలును పరిశీలించి వెంటనే పనులు పూర్తి చేయాలని తహసీల్దారును ఆదేశించారు. అయినప్పటికీ ఇప్పటికీ పట్టా మంజూరు చేయడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**కోడలు ఇంటి నుంచి గెంటేసింది**

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పోలవరం గ్రామా నికి చెందిన పద్మావతి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వం తన పేరు మీద ఇంటి పట్టా ఇచ్చినా కట్టుకున్న ఇంట్లో నివసించే హక్కు లేకుండా తన కోడలే తనను రోడ్డు పాలు చేసింది.

తన కుమారుడు 2013లో మరణించిన తర్వాత కార్యక్రమాల నిమిత్తం ఇంటికి వచ్చిన కోడలు ముతికేపల్లి శ్రీదేవి తనను ఇంట్లో నుంచి బలవంతంగా గెంటేసింది. ఇంటి పన్ను తన పేరు మీద మార్చమని ఒంగోలు, ముండ్లమూరు, గ్రామ పంచాయతీ అధికారులకు పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు. కోడలు నకిలీ పత్రాలు సృష్టించి కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు తన పేరుతో తెప్పించుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# రాజధాని అమరావతిపై మీ డ్రామాలు ఆపండి

- తీర్మానంపై అసెంబ్లీలో చర్చిద్దాం..రండి
- మీ సానుభూతిని నమ్మే స్థితిలో లేదు
- రాజధానికి మద్దతు ఇస్తున్నామని చెబితే నమ్మరు
- అమరావతిపై అవకాశవాద రాజకీయాలు ఆపండి
- రైతుల గుండెలపై తన్నిన రోజులు మరిచిపోలేదు
- జగన్‌రెడ్డిపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



అమరావతి(చైతన్యరథం): అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రకటనపై వైసీపీ నేతలు చేస్తున్న అవకాశవాద రాజకీ యాలను ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన రోజు నుంచి అమరావతి విషయంలో తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజలకు గుర్తుంది. రాజధానిగా అమరావతి పనికిరాదు అని జగన్‌రెడ్డి స్వయంగా హేళన చేశారు. శ్మశానమని వైసీపీ నేతలు అవమానపరిచారు. రాజధానికి భూములిచ్చిన రైతుల పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. తల్లిగా భావించాల్సి న మహిళల పొత్తి పడుపులో బూటు కాళ్లతో తన్నారు. మహిళలు స్నానం చేస్తుంటే డ్రోన్లతో వీడియోలు తీయించి అవస్థలకు గురి చేశారు. వైసీపీ నేతలు మీడియా ముందుకొచ్చి అమరావతికి అనుకూలంగా తీర్మానం చేయడానికి తప్పుడు అర్థాలు రుద్దుతు న్నారని మండిపడ్డారు. 2019 ఎన్నికలకు ముందు అమరావతే రాజధాని అని ప్రకటించిన జగన్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల ప్రకటన ఎందుకు చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నా.. ఇదే రాజధాని అన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చాడు. ఇప్పుడు కూడా మళ్లీ వైసీపీ నేతలు అదే రకమైన విద్వేషాలు ప్రజల్లో రేకెత్తించేందుకు కుట్రలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఈ రోజు అమరావతి రైతుల గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు.. గత ఐదేళ్లూ రైతులపై చేసిన దౌర్జన్య కాండకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాదలనలో రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాల ఊబిలోకి నెట్టారు. కూటమి ప్రభుత్వం కష్టబడి అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. మళ్లీ ఇప్పుడు అమరావతే రాజధా నిగా ఒప్పుకుంటున్నాం..అమరావతికి మద్దతిస్తామని ప్రజల్లో సానుభూతి పొందేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తుంచుకోవాలి. అమరావతికి అనుకూలమే అని ప్రక టనలు చేస్తున్న వైసీపీ నేతలు.. గత ఐదేళ్లలో ఎందుకు అమరావతిలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. సింగపూర్ కన్సార్టి యం కంపెనీలను తరిమేశారు. కౌలు చెల్లించమని అడిగిన రైతుల పై బూటు కాళ్లతో దాడులు చేశారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి రోడ్లపై తిప్పి అవమానించారు.

అమరావతి రైతులకు మద్దతు గా నిలిచిన ప్రతి ఒక్కరిపైనా కేసులు పెట్టి వేధించారు. వైసీపీ సోషల్ మీడియా పేజీల్లో అమరావతి రైతులను బూతులు తిట్టారు. పాలకులు మారినా.. ప్రభుత్వాలు మారినా.. అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులకు నష్టం జరగకుండా, రాష్ట్రానికి రాజధానిగా అమరావతిని తీర్మానం చేశాం. ఎక్కడ వెనకబడి పోతామోనన్న భయంతో వైసీపీ నేతలు మీడియా ముందుకొచ్చి అమరావతే రాజధాని. దానికే మా మద్దతు అంటూ కొత్త పాట అందుకోవడం విడ్డూరంగా ఉంది. అమరావతిని రాజధానిగా అంగీకరించడం వైసీపీ నేతల అవకాశ వాదానికి నిదర్శనమని మండిపడ్డారు. నిజంగానే అమరావతికి మద్దతిస్తున్నట్లు అయితే.. జగన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి తీర్మానానికి మద్దతివ్వాలి..అలా కాకుం డా డ్రామాలాడితే ప్రజలు సహించబోరని హెచ్చరించారు.

# రాష్ట్రంలో 27,500 వీఏవోలకు స్మార్ట్ ఫోన్లు

- 20 ఏళ్ల క్రితమే పేదల ఇళ్లలో వెలుగులు
- చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి (చైతన్యరథం): గ్రామీణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తోన్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ సంఘ సహాయకులకు (వీఏవో)లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయాలన్న నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం తెలిపారు. రెండున్నర దశాబ్దాల క్రిందటే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలుగు పథకం ద్వారా పేదల ఇళ్లల్లో వెలుగులు నింపేందుకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని మంత్రి చెప్పారు. డ్వాక్రా సంఘాల పటిష్టత కోసం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా సెర్ప్ సంస్థ ఏర్పాటు చేశారని మంత్రి గుర్తు చేశారు.

నాడు చంద్రబాబు మదిలో వచ్చిన ఈ పథకం ద్వారా గ్రామాల్లో 90 లక్షల మంది మహిళలు 8.32 లక్షల స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా స్వయంకృషితో ఎదుగుతున్నారని మంత్రి తెలిపారు. ఈ సభ్యుల నుంచి ప్రతి గ్రామంలోనూ ఒక సంఘ సహాయకురాలుగా ఉన్న వారు తమ సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి, సీఐఎఫ్ లాంటి ఇతర ఆర్థిక పథకాల ద్వారా సభ్యులకు సాయం అందిస్తున్న నేపథ్యంలో వీరికి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తెలిపారు.

ఈ సంఘ సహాయ కులకు 2017లోనే తెలుగుదేశం ప్రభుత్వం గ్రామ సహాయకులకు తొలిసారి ట్యాబ్‌లు ఇవ్వగా.. ఇప్పుడు కొత్తగా ఆండ్రాయిడ్ అప్లికేషన్లు రావడం, డేటా సేకరణ కోసం స్మార్ట్ ఫోన్లు కావాలని గ్రామ సంఘ సహాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు మంత్రి చెప్పారు. ఈ క్రమంలోనే సీఎం రాష్ట్రవ్యాప్తంగా 27,500 స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఫోన్లు శ్యామ్‌సంగ్ ఏ06 మోడల్‌లో 6 జీబీ ర్యామ్ – 128 జీబీ స్టోరేజ్ – చార్జర్ – కేస్ – ప్రొడక్షన్ కవర్ – ఎండీఎం సాఫ్ట్‌వేర్ కలిగి ఉంటాయని తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్లను ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా పారదర్శక టెండర్లలో కొనుగోలు చేసినట్టు తెలిపారు.

## నాడు రాజధానిపై దాష్టీకాలు..

# నేడు మద్దతా?

- అమరావతి ద్రోహి జగన్‌రెడ్డి
- చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలి
- నాటి విధ్వంసాలను ప్రజలు మర్చిపోలేదు
- తప్పు ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాలి
- ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉన్నారు?
- ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ నాయకుడు సజ్జల రామకృ ష్ణారెడ్డి అమరావతికి మద్దతు ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదం గా ఉందని, ఇది ఆ పార్టీకి ఒక ఆత్మహత్యా సదృశ్య చర్య అని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. గత ఐదేళ్లుగా అమ రావతిని అడుగడుగునా అడ్డుకుని రాజధానిని స్మశానంతో పోల్చిన వైసీపీ.. నేడు ప్రజలు కొట్టిన చెంపదెబ్బతో దారిలోకి వస్తున్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో అధ్యక్ష పదవిలో లేని సజ్జల రామకృష్ణారెడ్డి విధానపరమైన నిర్ణయాలను ఎలా ప్రకటిస్తారు? అసలు వైసీపీకి ఒక స్పష్టమైన విధానం ఉందా? అమరావతిపై నిజంగానే ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి తన అభిప్రా యాన్ని సూటిగా చెప్పాలి. “మేం అమరావతికి మద్దతు ఇస్తున్నా మని ఆయన నోటి నుండే రావాలని డిమాండ్ చేస్తున్నాం. దీన్ని బట్టి అమరావతి ద్రోహులు వైసీపీ నాయకులే..అమరావతి నిర్మాణాన్ని ఆపడానికి, రైతుల పోరాటాన్ని అణచివేయడానికి దుష్ట ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. అమరావతి రైతులు, అక్కా చెల్లెమ్మలు పడ్డ కష్టాలను, వారిపై చేసిన దాడులను రాష్ట్ర ప్రజలెవ రూ మర్చిపోలేదు. ఇప్పుడు మాట మార్చి చిలక పలుకులు పలికితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. శరవేగంగా అమరావతి నిర్మా ణం జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో పవన్‌కళ్యాణ్ సహకారం తో అమరావతి పనులు నేడు శరవేగంగా జరుగుతున్నాయి. వైసీపీ నాయకులు కుళ్లుకునేలా, ఈర్ష్య పడేలా ఒక అద్భుతమైన రాజధా ని రూపుదిద్దుకుంటోంది. రాజకీయంగా వైసీపీ భూస్థాపితం కాక తప్పదు. అమరావతిని నాశనం చేయాలని చూసిన వైసీపీని ఇప్పటికే ప్రజలు రాజకీయంగా దెబ్బకొట్టారు. సజ్జల ఎన్ని వంకర మాటలు మాట్లాడినా రాబోయేరోజుల్లో ఆ పార్టీకి రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న సీట్లు కూడా గెలవలేరని హెచ్చరిస్తున్నాం. అమరావతికి జరిగిన అన్యాయానికి వైసీపీ నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవా లంటే.. ముందుగా తమ తప్పులను ఒప్పుకుని రాజధాని నిర్మాణా నికి బేషరతుగా మద్దతు ప్రకటించాలని స్పష్టం చేశారు.

# బంగారు భవితకు అంబేద్కర్ గురుకులాలు

- పెద్దఎత్తున దరఖాస్తులు విశ్వాసానికి నిదర్శనం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- 5వ తరగతి, జూనియర్ ఇంటర్
- ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల



అమరావతి(చైతన్యరథం): అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విడుదల చేశారు. 2026 – 27 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 15,020సీట్లు, జూనియర్ ఇంటర్‌లో 13,840సీట్లకు 01.03.2026 ప్రవేశ పరీక్ష నిర్వహించారు. వీటితో పాటు 6,7,8,9,10 తరగతుల్లో ఖాళీల కు మార్చి 8న పరీక్ష నిర్వహించారు. 5 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం మొత్తం 1,15,313విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1,01,799విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గురువారం విడుదల చేసిన ఫలి తాల్లో వీరిలో 88.27శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల విడుదల చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ అడ్మిషన్లకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు రావడం అంబేద్కర్ గురుకులాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం. కూటమి పాలనలో పేద విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా అంబేద్కర్ గురుకులాలు మారాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంబేద్కర్ గురుకులాల్లో నాణ్యమైన విద్య బోధనా, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. ఐఐటీ, నీట్‌లో తృటిలో అర్హత కోల్పోయిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకుల్లాలో ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్, నీట్‌తో పాటు దేశంలో, రాష్ట్రంలో ప్రసిద్ధ యూనివర్సిటీలు, విద్యాసంస్థలకు దరఖా స్తులు చేయించి వాటిలో సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్నాం. గురుకులాల్లో విద్యార్థుల విద్య, సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. సీట్లు సాధించిన విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చంద్రబాబు సీఎం అయ్యాకే స్టీల్‌ప్లాంట్‌కు ఆమోదం

- అతిపెద్ద విజయం ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్
- ప్లాంట్ రాదని గతంలో ఎద్దేవా చేశారు
- ఇప్పుడు శంకుస్థాపన కాగానే క్రెడిట్ చోరీ
- మీ అవినీతి, క్రిమినల్ క్రెడిట్ చోరీ చేయలేరు జగన్
- మీ హయాంలో ఒక్క కంపెనీ అయినా తెచ్చారా?
- ఉన్న కంపెనీలనే తరిమేసిన చరిత్ర మీది
- పెట్టుబడులు తేవడంలో లోకేష్‌ను చూసి నేర్చుకోండి
- ఐదేళ్ల పాలనలో ఎస్ఐపీబీ మీటింగ్‌లు
- కేవలం 13 సార్లు మాత్రమే పెట్టారు
- మిత్తల్ కంపెనీ ప్రతిపాదనపై
- ఒక్క మీటింగ్‌లో అయినా ప్రస్తావన జరిగిందా
- సవాల్ చేస్తున్నా ఆధారాలతో రండి.. చర్చిద్దాం
- నాడు జే-టాక్స్ భయంతో కంపెనీలు పారిపోతే..
- నేడు 'సుజ్ ఏపీ' నినాదంతో గ్లోబల్ కంపెనీలు
- విద్యుత్ ఛార్జీల బాదుడు, నకిలీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయ్ గొడ్డలిపోటు, తల్లిచెల్లి గెంటివేత, విధ్వంసం, అబద్ధాలు.. మీ క్రెడిట్లు..వాటిని ఎవరూ చోరీ చేయరు
- దమ్ముంటే 2019-24 మధ్య మీరు తెచ్చిన పెట్టుబడుల జాబితా లేఖ ద్వారా విడుదల చేయాలి
- రాష్ట్రం విధ్వంసం కావాలి.. అదే మీ సైకో తత్వం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్






మంగళగిరి(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి తన పార్టీ కార్యాలయంలో కూర్చుని నిస్సి గ్గుగా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. నిన్న మొన్నటివరకు "రాష్ట్రానికి మిత్తల్ స్టీల్ ప్లాంట్ ఎక్కడ వస్తుంది? లోకేష్ ప్రజల చెవిలో పువ్వులు పెడుతున్నాడు" అని వెటకారం చేసిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు ఆ ప్లాంట్ తన పుణ్యమే అని క్రెడిట్ కొట్టేయాలని చూడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు పరా కాష్ఠ అని విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకేష్ గారు ఆదిత్య మిత్తల్‌తో జూమ్ కాల్ మాట్లాడి ఒప్పించారని చెబితే.. 'ఆదిత్య మిత్తల్ ఒడిశాలో లక్షల కోట్లు పెడుతున్నారు, ఆంధ్రాకు ఎందుకు వస్తారు?' అని హేళన చేశారు. తీరా ఇప్పుడు ప్రధాన మంత్రి మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల మిత్తల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగి పనులు మొదలయ్యేసరికి ఆ క్రెడిట్ నాదే అని ప్లేట్ ఫిరాయించారు. చంద్రబాబు, లోకేష్ క్రెడిట్‌ని చోరీ చేసే దుస్థితికి దిగజారాడాడు. తన నేరాలు, దోపిడీలు, ఎదుటి వాడికి అట్టగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజమని ధ్వజమెత్తారు.

## లోకేష్ వేగం..లక్ష కోట్ల పెట్టుబడి

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో ముందుకు వెళ్లింది. సెప్టెం బర్ 22, 2024న రాత్రి 8:30 గంటలకు లోకేష్ స్వయంగా ఆదిత్య మిత్తల్‌తో చర్చలు జరిపి ప్రభుత్వ పారదర్శకతను వివ రించి వారిని ఒప్పించారు. ఆ వేగమే ఇవాళ రాష్ట్రానికి లక్ష కోట్లపైగా పెట్టుబడిని తెచ్చిపెట్టింది. జగన్‌రెడ్డిలాగా మేం గాలిలో మాటలు చెప్పం. సాక్షాత్తూ లక్ష్మీ మిత్తల్, ఆదిత్య మిత్తల్ వేదికపైనే చెప్పారు. చంద్రబాబు అనుభవం, లోకేష్ విజన్, పవన్‌కళ్యాణ్ సహకారం చూసే మేం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నామని చెప్పారు. మరి దీనికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారు? జగన్ హయాంలో ఒక్క కంపెనీ అయినా రాష్ట్రానికి వచ్చిందా? ఉన్న కంపెనీలనే తరిమేసిన చరిత్ర మీది. ప్రభుత్వం కష్టపడి మొక్క నాటితే, అది వృక్షమై ఫలాలు ఇచ్చేటప్పుడు 'నేనే నాటాను' అని అబద్ధాలు ఆడటం జగన్‌రెడ్డికి అలవాటే. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో, పెట్టుబడులు ఎలా వస్తాయో లోకేష్‌ను చూసి నేర్చుకోండి. ప్రజలందరికీ వాస్తవాలు తెలుసు, మీ అబద్ధాల ను ఎవరూ నమ్మరని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత జగన్‌రెడ్డికి లేదు. అబద్ధాల పునాదుల మీద రాజకీయాలు చేసే కాలం చెల్లిపోయింది. నిస్సిగ్గుగా మాటలు మార్చడం మానేసి వాస్తవాలను అంగీకరించాలని హితవుపలికారు.

## జగన్‌రెడ్డి అందులో పీహెచ్‌డీ చేశారు

రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడంలో జగన్‌రెడ్డి పీహెచ్‌డీ చేశారు. 2022లో దావోస్‌లో ఆదిత్య మిత్తల్‌ను కలిశానని, తానే ఒప్పించానని ఇప్పుడు కొత్త రాగం అందుకున్నారు. గాలి మాటలు చెబితే నమ్మడానికి ఇది మీ సాక్షి ఆఫీస్ కాదు..ఆంధ్రప్రదేశ్. ఆధారాలతో మాట్లాడుకుందాం రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రా నికి ఏ పెద్ద పెట్టుబడి రావాలన్నా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తప్పనిసరి. దానికి చైర్మన్ ముఖ్య మంత్రే ఉంటారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో (2019-24) కేవలం 13 సార్లు మాత్రమే ఎస్ఐపీబీ మీటింగ్ పెట్టారు. కానీ, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఈ రెండేళ్లు కాకముందే.. అప్పుడే 15 సార్లు మీటింగ్ నిర్వహించి పెట్టుబడులను పరుగులు పెట్టిస్తున్నారు. జగన్ గారూ.. మీరు నిర్వహించిన ఆ 13 మీటింగ్ లలో ఒక్కసారైనా ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ గురించి చర్చించారా? పోనీ ఒక్క ప్రోటోకాల్ అయినా జరిగిందా? నేను ఛాలెంజ్ చేస్తు న్నాను.. వైసీపీ నాయకులకు, వారి పేటీఎం బ్యాచ్‌లకు దమ్ముంటే ఆధారాలు చూపండి. మీ హయాంలో ఏ ఒక్క ఎస్ఐపీబీ మీటింగ్ లోనూ మిత్తల్ కంపెనీ ప్రస్తావనే లేదు. మరి ఏ మొహం పెట్టుకు ని ఇది నా క్రెడిట్ అని చెప్పుకుంటున్నారు? అని ప్రశ్నించారు.

## చంద్రబాబు సీఎం అయ్యాకే కంపెనీకి ఆమోదం

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక 19-11-2024న జరిగి న ఎస్ఐపీబీ మీటింగ్‌లో అజెండా నెం.1గా ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఆమోదం తెలిపారు. ఇదీ వాస్తవం! ఫేజ్-1, ఫేజ్-2లలో కలిపి లక్షా 35 వేల కోట్ల భారీ పెట్టుబడికి మార్గం సుగమం చేసింది మా కూటమి ప్రభుత్వమే. మా ప్రభుత్వం తెచ్చిన ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం పెట్టుబడి రూ. 1,35,964 కోట్లు రెండు దశల్లో, ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నులు. ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు సుమారు లక్ష పైగా ఉద్యోగాలు వస్తాయి. భూసేకరణ రెండు విడతల్లో సుమారు 6,000 ఎకరాల కేటా యింపు. నక్కపల్లిలో భూములు ఇచ్చానని జగన్‌రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారు. అయ్యా జగన్‌రెడ్డి.. మీరు చేసింది శూన్యం, చెప్పేవి అన్నీ అబద్ధాలు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక 'సుజ్ స్పీడ్.. సుజ్ ఏపీ' ట్యాగ్‌లైన్‌తో పనిచేసి చూపిస్తున్నారు కాబట్టే ఇవాళ ఇంత పెద్ద స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వచ్చింది. ఇకనైనా మీ దొంగ క్రెడిట్ రాజకీయం ఆపండని హితవు పలికారు.

## స్టీల్ ప్లాంట్ కల సాకారమైందిలా...

మీ హయాంలో మీరు చేసిన పాపాల వల్ల రాష్ట్రం నుంచి కంపెనీలు పారిపోతే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులను మీ ఖాతాలో వేసుకోవాలని చూడటం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. జగన్ గారూ.. 2022లో మీరు దావోస్‌లో కలిశానని చెబుతున్నారు కదా? మరి 2022 నుంచి 2024 వరకు మీరు నిర్వహించిన 8 ఎస్ఐపీబీ (రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి) మీటింగ్‌లలో ఒక్కసారి కూడా మిత్తల్ కంపెనీ ప్రపోజల్ ఎందుకు చర్చకు రాలేదు? దానికి ఆమోదం తెలుపుతూ ఒక్క జీవో అయినా ఎందుకు ఇవ్వలేకపోయారు? ఎందుకంటే మీ ధ్యాస అంతా మద్యం, ఇసుక, మైనింగ్, గంజాయిలో వచ్చే 'జే-టాక్స్' కలెక్షన్ల మీద తప్ప రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలనే ఆలోచన మీకు ఎప్పు డూ లేదు. లోకేష్ 2024 సెప్టెంబర్ 22న ఆదిత్య మిత్తల్‌తో మాట్లాడారు. అక్టోబరులో ఆ కంపెనీ నుంచి మూడు కీలక లేఖలు అందాయి. నవంబర్ 19న చంద్రబాబు ఎస్ఐపీబీ మీటింగ్ పెట్టి ఆమోద ముద్ర వేశారు. కేవలం వారంరోజుల్లోనే అంటే నవంబర్ 26, 2024న జీవో నెం.76 విడుదల చేసి ప్లాంట్‌కు పచ్చజెండా ఊపారు. ఇదీ మా ప్రభుత్వ పనితీరు. కేవలం జీవో 76 మాత్రమే కాదు.. ఆ తర్వాత జీవో నెం.5, 113, 96, 195 ఇలా వరుసగా సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చాం కాబట్టే ఇవాళ మిత్తల్ స్టీల్ ప్లాంట్ సాకారమైంది. మీ జే-టాక్స్ వేధింపులు భరించలేక జాకీ, అమరరాజా, సింగపూర్ కన్సార్టియం వంటి పేరున్న కంపెనీలే రాష్ట్రం వదిలి పారిపో యాయి. మీ సైకో తత్వాన్ని చూసి ఏ పారిశ్రామికవేత్త అయినా రాష్ట్రంలో అడుగుపెట్టే ధైర్యం చేశారా? షాపులు కట్టేసి మీకు దండం పెట్టి వెళ్లిపోయారు. అలాంటిది ఇవాళ చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్, మోదీ సహకారంతో లక్షల కోట్ల పెట్టుబ డులు తెస్తుంటే దొంగ క్రెడిట్ కోసం పాకులాడటం సిగ్గుచేటు. మీకు దక్కిన క్రెడిట్లు వేరే ఉన్నాయి. సొంత తల్లిని, చెల్లిని కోర్టు కు ఈడ్చిన క్రెడిట్ మీది. సొంత చిన్నాన్నను గొడ్డలి పోటు పొడిపించిన క్రెడిట్ మీది. దమ్ముంటే 2019-24 మధ్య మీరు తెచ్చిన పెట్టుబడుల జాబితాను ఒక లేఖ ద్వారా విడుదల చేయా లని సవాల్ విసిరారు.

## అబద్ధాలు చెబితే నమ్మరు..ఇవీ మీ క్రెడిట్లు

తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని అబద్ధాల మీద అబద్ధాలు చెబితే నమ్మడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు. సంపూర్ణ మద్య పాన నిషేధం అని చెప్పి జే-బ్రాండ్ల పేరుతో విషం తాగించి లక్షలాది మంది ఆడబిడ్డల మాంగల్యాలు తెంచిన క్రెడిట్ మీది. దళిత బిడ్డను చంపి డోర్ డెలివరీ చేసిన క్రెడిట్, దళిత యువ కుడికి గుండు గీయించిన అమానవీయ క్రెడిట్ మీది. జాకీ, లూలు, ఏషియన్ పల్ప్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేసి, 'బ్రాండ్ ఏపీ'ని సర్వనాశనం చేసిన చరిత్ర మీది. స్వంత తల్లిని, చెల్లిని రోడ్డుపైకి లాగి, బాబాయ్ గొడ్డలిపోటు కేసులో దోషులను వెనకేసుకొచ్చిన 'ఫ్యామిలీ క్రెడిట్' కూడా మీదనని విమర్శించారు.

## మీరు దావోస్ వెళ్లింది దోచుకుంది దాచుకోవడానికే...

మీరు దావోస్ వెళ్లింది ప్రజల సొమ్ముతో ఫ్యామిలీ ట్రిప్పులు వేయడానికి, సూట్ కేస్ కంపెనీల్లో దోచుకున్నది దాచుకో వడానికి తప్ప..రాష్ట్రానికి ఒక్క రూపాయి పెట్టుబడి తేవడానికి కాదు. కానీ చంద్రబాబు, లోకేష్ 'బ్రాండ్ ఏపీ' ఇమేజ్‌ని మళ్ళీ నిలబెట్టారు. గూగుల్ నుంచి మిత్తల్ వరకు దిగ్గజ సంస్థలు క్యూ కడుతున్నాయి. యువనేత నారా లోకేష్ చిన్న వయసులోనే తన అద్భుతమైన పనితీరుతో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో ప్రపంచాన్ని ఆకర్షిస్తుంటే మీరు ఓర్వలేక ఏడుస్తున్నారు. పాద యాత్ర చేస్తారట.. ప్రజలు నవ్వుతున్నారు. మీరు వస్తే ప్రజలు ఏడుస్తూ ఉండాలి, ఆస్తులు తగలబడాలి, విధ్వంసం జరగాలి.. అదే కదా మీ సైకో మనస్తత్వం? కానీ ఇప్పుడు రాష్ట్రం వెలిగిపోతోంది, రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి, పరిశ్రమలు వస్తున్నాయి.

ఇవి మీకు నచ్చవు. ఇకనైనా చేయని పనికి క్రెడిట్ కావాలని పాకులాడటం మానుకోండి. సోషల్ మీడియాలో గెంతులు వేస్తున్న మీ పేటీఎం కుక్కలకు, అబద్ధాలు ప్రచారం చేసే మీ బ్లూ మీడియాకు వీపు విమానం మోత మోగేలా సమాధానం చెబుతాం. అబద్ధాల జగన్‌రెడ్డి గారూ.. మీరు నేర్చుకోవాల్సింది చాలా ఉంది. క్రమశిక్షణతో మెలగడం నేర్చుకోండి.. లేదంటే ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కోదండరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

# నేడు ఒంటిమిట్టలో ధ్వజారోహణం

## విద్యుత్ వెలుగుల్లో ఆలయం

ఒంటిమిట్ట / తిరుపతి(చైతన్యరథం): ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయంలో నిర్వహించనున్న వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు భక్తి భావపూర్వక వాతావరణంలో వేదమంత్రాల నడుమ గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. పురాతన చారిత్రక ప్రాశస్త్యాన్ని కలిగిన ఈ ఆలయంలో ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల దివ్య మూర్తులు వెలసి ఉండటంతో ఒంటి మిట్టను "ఏకశిలానగరం"గా కూడా పిలుస్తారు. ఈ పవిత్ర క్షేత్రం లో మార్చి 26 నుంచి ఏప్రిల్ 5 వరకు జరిగే బ్రహ్మోత్సవాల కోసం ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో ముస్తాబైంది. గురువారం ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూల వర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చనలను శాస్త్రోక్తంగా చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్చకుల వేదమంత్రాల నడుమ అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ఠ, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ వంటి శాస్త్రోక్త కర్మలను నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

**నేడు ధ్వజారోహణం**

శుక్రవారం ఉదయం 9.30 నుంచి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. దీంతో కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీరామనవమి ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు పోతన జయంతి కార్యక్రమం, కవి సమ్మేళనం జరుగనుంది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శేష వాహనసేవను భక్తులు వీక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎ.ప్రశాంతి, ఏఈవో బాలరాజు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



**విద్యుత్ వెలుగులు..ప్రత్యేక ఆకర్షణగా కల్యాణ వేదిక**

ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ అత్యంత వైభవంగా విద్యుత్ అలంకరణలను చేపట్టింది. నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు అపూర్వమైన శోభను చేకూర్చు తున్నాయి. ఏప్రిల్ 1న నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి రాను న్నారు. వారి సౌకర్యార్థం కల్యాణ వేదిక పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతం మరియు ఆలయ పరిసరాల్లో 24 ఎల్‌ఈడీ వీడియో డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా భక్తులు ఎక్కడి నుంచైనా సీతారాముల దివ్య కల్యాణాన్ని కనులారా వీక్షిస్తూ భక్తి పరవశంలో తేలియాడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## మంత్రి ఆనం శ్రీరామనవమి శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): పవిత్ర శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రామాలయాల్లో సీతారాముల కల్యా ణం ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధల తో ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని, శ్రీరాముడి కరుణాకటాక్షాలను పొందాలని కోరారు. ధర్మం, న్యాయం, సత్యం అనే విలువలకు ప్రతీక అయిన శ్రీరాముడు మనకు ఆదర్శప్రాయుడని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి రామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. ఈ పవిత్ర సందర్భంగా శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.



### అమరావతిలో అగ్నిప్రమాదం కేసులో

## పోలీసుల అదుపులో అనుమానితుడు

### కుట్ర కోణంపై ముమ్మరంగా దర్యాప్తు

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో జరిగిన అగ్ని ప్రమాదంలో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించి వాచ్‌మెన్ రామ్‌కుమార్‌ను తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు గల కారణాలపై అతడిని విచారిస్తున్నారు. రాజధాని పరిధిలోని రాయపూడి సమీపంలో ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద సోమవారం రాత్రి 11 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నిల్వ చేసిన పైపులకు నిప్పంటుకొని ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో స్థానికులు, కంపెనీ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. మూడు అగ్నిమాపక శకటాలతోపాటు పోలీసు సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయితే, పనులు వేగంగా జరుగుతున్న వేళ.. వరుస అగ్ని ప్రమాదాలు చూస్తుంటే...కుట్ర కోణం ఉందనే అను మానం వస్తోందని సీఎం చంద్రబాబు సహా పలువురు అనుమానం వ్యక్తం చేసిన నేపథ్యంలో పోలీసులు ఆ దిశగా మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ ఛార్జీల భారం లేకుండా చేస్తున్నాం

- **రూ.16 వేల కోట్ల లోటును ప్రభుత్వమే భరిస్తోంది**
- **చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ చేశాం**
- **ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ**



మంగళగిరి(చైతన్యరథం): జగన్ ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో కొంత ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతీ వినియోగదారుడికి నాణ్యమై న విద్యుత్‌ను 24 గంటలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలజీ పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వర్తించే రూ. 15,790.57 కోట్ల విద్యుత్ టారిఫ్‌ను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ప్రతిపాదించగా ఆ భారం ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ 20 నెలల్లో సుమారు రూ.20,288 కోట్లను విద్యుత్ బిల్లుల భారాన్ని ప్రభుత్వమే భరించి సుమారు 1.30 కోట్ల వినియోగదారులకు మేలు చేకూర్చిందని వివరించారు.

**విద్యుత్ రంగంలో సంస్కరణలు**

విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న విప్లవాత్మకమైన సంస్కరణలతో ప్రజలకు మేలైన విద్యుత్ 24 గంటలు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. జగన్ నిర్వాకంతో పెండింగ్ పెట్టిన రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం భరించిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత యూనిట్‌పై 13 పైసలు తగ్గించి చరిత్రలో తొలిసారిగా ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ సాధించామని తెలిపారు. ప్రజలపై సుమారు రూ.1000 కోట్లు భారం తగ్గించినట్లు వివరించారు. కమీషన్లకు కక్కుర్తిపడి జగన్మోహన్‌రెడ్డి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారం ప్రజలపై వేశారని మండిపడ్డారు.

**జగన్ ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల మోత**

జగన్ ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్లు భారం వేశాడని ధ్వజమెత్తారు. సుమారు 22 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా ఉచిత విద్యు త్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. వ్యాపారస్థులు, చిన్న తరహా పరిశ్రమ దారులను ఆదుకునేందుకు వాణిజ్య కేటగిరీ కింద వచ్చే యూనిట్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించిందని పేర్కొన్నారు. దీనివల్ల సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుందని వివరించారు. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితి 10 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంపుతో సుమారు 18 వేల మంది చిన్న పరిశ్రమల యజమానులు విద్యుత్ టారిఫ్‌లో రాయితీ పొందుతున్నట్లు వివరించారు. సోలార్ మాడ్యూల్స్ తయారీ కంపె నీలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేటగిరీ టారిఫ్ ఏర్పాటు చేసిన ట్లు వివరించారు. జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50లకు తగ్గించామని తెలిపారు.

**పరిశ్రమలను తరిమి వేసే క్రెడిట్ జగన్‌రెడ్డిది**

కూటమి ప్రభుత్వంలో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహించేం దుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సోలర్, విండ్, గ్రీన్ అమోనియ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నట్లు వివరించారు. దీంతో అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. జగన్ వేధింపులతో 2019-24 మధ్య అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి తరలిపోయాయని వివరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న పాలసీలతో నేడు రాష్ట్రానికి అనేక కంపెనీలు వస్తుంటే వాటిని జగన్మోహన్ రెడ్డే తీసుకువచ్చానని చెప్పుకోవడం సిగ్గు చేటు అని దుయ్యబట్టారు.

# వీఎంఆర్డీఏ పనితీరు భేష్

**● విశాఖలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సభ్యులపై ప్రశంసలు**



విశాఖపట్నం (చైతన్యరథం): కర్నాటక రాష్ట్రంలోని బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ అంజనేయులు, బోర్డు ఆఫ్ డైరెక్టర్ల బృందం గురువారం విశాఖపట్నంలో పర్యటించారు. వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. వీ.ఎం.ఆర్.డీ.ఏ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యత, నిధులు కేటాయించడం, పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, సాహస క్రీడలు ఏర్పాటు వంటి అంశాల గురించి వివరించారు. నగర పరిధిలో పార్కులు, మ్యూజియంల నిర్వహణ, పచ్చదనం పెంపొందించటం తదితర అంశాలను పరిశీలించారు. వీఎంఆర్డీఏ పనితీరుపై బళ్ళారి డెవలప్మెంట్ అథారిటీ సభ్యులు ప్రశసంలు కురిపించారు. ఈ కార్యక్రమంలో బళ్ళారి మేయర్ గెడ్డప్ప, సభ్యులు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు



పార్వతీపురం (చైతన్యరథం): ఈనెల 29న జరగనున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పార్వతీపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో చురుగ్గా ఏర్పాటు జరుగుతున్నాయి. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను శుభ్రం చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి రంగులు వేశారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లోనూ తెలుగుదేశం జెండా దిమ్మలు, ఎన్టీఆర్ విగ్రహాలు శుభ్రం చేసి, పార్టీ పతాకాలను రెపరెపలాడించాలని టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ తోయక



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లాలో గురువారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డిని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గుమ్మలక్ష్మీపురం క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొదటిసారి ఏజెన్సీ ప్రాంత మండలంలో పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని ఎమ్మెల్యే వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందజేసి ఘనంగా సత్కరించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పరస్పరం చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, గిరిజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివశక్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

వినుకొండ (చైతన్యరథం): మండల కేంద్రమైన శావల్యాపురం సొసైటీ బిల్డింగ్ నందు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శావల్యాపురం మండలంలోని గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర కంటి ఆసుపత్రి నుండి వచ్చిన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# సాక్షి దినపత్రికపై ఉవ్వేత్తున ప్రజాగ్రహం

**●విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌పై తప్పుడు వార్తలు రాస్తున్నందుకు నిరసన**

**●టీడీపీ రాష్ట్ర నాయకులు బొప్పన భవకుమార్ ఆధ్వర్యంలో సాక్షి దినపత్రిక ప్రతుల దహనం**



విజయవాడ (చైతన్యరథం): పత్రికా ధర్మాన్ని విస్మరించి అబద్దాల వార్తలు రాస్తున్న సాక్షి దినపత్రికను ప్రతి ఒక్కరూ బ్యాన్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. సాక్షి దినపత్రికలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)పై రాస్తున్న అసత్య కథనాలు నిరసిస్తూ గురువారం సాయంత్రం విజయవాడ పడమట ఎన్టీఆర్ సర్కిల్లో టీడీపీ, కూటమి పార్టీల నాయకులు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు ఆందోళన చేశారు. సాక్షి దినపత్రిక ప్రజలను దహనం చేసిన టీడీపీ, కూటమి పార్టీల నాయకులు డౌన్ డౌన్ సాక్షి అంటూ నినాదాలు చేశారు. సాక్షి పత్రికను నేలపై పడేసి కాళ్లతో తొక్కుతూ... తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ మాట్లాడుతూ... సాక్షి పత్రిక వైసీపీ పార్టీ కరపత్రంగా మారిందన్నారు. వైసీపీకి రాజకీయ లబ్ధి చేకూర్చేలా ప్రతిరోజూ అబద్ధాలు రాస్తూ, కూటమిలోని ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మధ్య తగాదాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ప్రతిష్ఠ దిగజార్చేలా సాక్షి పత్రిక బూటకపు వార్తలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై కాల్ డేటా పేరుతో అబద్ధపు వార్త రాసి ఆయన పరువుకు నష్టం కలిగేలా సాక్షి పత్రికలో వార్త రాశారని, ఎంపీపై అబద్ధపు వార్త రాసిన సాక్షి పత్రిక తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

**టీడీపీ రాష్ట్ర నేత చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ...** రాష్ట్ర అభివృద్ధికి వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడ్డంకిగా మారాడని, టీడీపీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నాడు అన్నారు.

**టీడీపీ రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ...** ప్రజాప్రతినిధులపై తప్పుడు రాతలు సరికాదన్నారు. ఎంపీ కేశినేని చిన్ని ప్రజల మనిషి అని, అందరినీ కలుపుకుని పోయే నాయకుడు అన్నారు. కాల్ డేటా రికార్డులు చేయడం వైసీపీ పార్టీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని, ప్రజా నాయకుడు కేశినేని చిన్నికి ఆ అవసరం లేదన్నారు.

**మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ....** రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ సీపీకి 11 సీట్లు బుద్ధి చెప్పినా ఇంకా జగన్‌కు మాత్రం బుద్ధి రావడం లేదన్నారు. సాక్షి పత్రిక ద్వారా అసత్య వార్తలు రాస్తే ప్రజలు మరింతగా వైసీపీని భూ స్థాపితం చేస్తారని తెలిపారు. సాక్షి పత్రికలో ఎంపీ కేశి నేని చిన్నిపై రాసిన అసత్య వార్తలు వెంటనే వెనక్కి తీసుకుంటూ సాక్షి యాజమాన్యం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): గత 15 సంవత్సరాలుగా సీపన్నాయుడుపేట ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు ఇక శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇటీవల శ్రీకాకుళం నియోజకవర్గ 50వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంలో ప్రజలు కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన తమ సమస్యలను ఎమ్మెల్యే గొండు శంకర్‌కి వినతిగా సమర్పించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి, కల్వర్టు పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. సీపన్నాయుడుపేట పరిసర పరిధిలో సుమారు 300 మీటర్ల ప్రాంతంలో వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుమారు రూ.39 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గొండు శంకర్ స్వయంగా పనుల ప్రగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కల్వర్టు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మెగా స్టీల్ ప్లాంట్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్వర్ణయుగం

**● అనకాపల్లి మెగా స్టీల్ ప్లాంట్ పట్ల ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హర్షం**



శృంగవరపుకోట (చైతన్యరథం): ఎల్ కోట క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన జరగడం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక కొత్త యుగానికి నాంది అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఈ ప్రపంచస్థాయి ప్రాజెక్టుకు కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయడం రాష్ట్రానికే గర్వకారణమని ఆమె కొనియాడారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ పరిశ్రమను సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా భారీ పెట్టుబడితో నిర్మిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షకు పైగా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, ఇది స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

**లోకేష్ నిరంతర కృషి వల్లే ఇది సాధ్యం**

మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, జాబ్స్ ఫస్ట్ విజన్ వల్లే ఈ మెగా ప్రాజెక్ట్ సాధ్యమైందని లలిత కుమారి ప్రశంసించారు. కేవలం ఒక జూమ్ కాల్ మీటింగ్‌తో ఇంతటి భారీ పెట్టుబడిని ఉత్తరాంధ్రకు తీసుకురావడం ఆయన పారిశ్రామిక దార్శనికతకు నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', పారదర్శక విధానాలు మరియు వేగవంతమైన అనుమతులు అంతర్జాతీయ కంపెనీలకు ఆంధ్రప్రదేశ్ పట్ల నమ్మకాన్ని కలిగించాయని ఆమె స్పష్టం చేశారు.

**అర్థిక వ్యవస్థ బలోపేతం**

ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో పూర్తి కానుందని, 5,465 ఎకరాల్లో నిర్మించే ఈ పరిశ్రమ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 10.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని ఆమె వివరించారు. 2030 నాటికి ప్లాంట్ అందుబాటులోకి రావడమే కాకుండా రూ.11,192 కోట్లతో నిర్మించనున్న ప్రత్యేక పోర్టు మరియు నాలుగు వరుసల రహదారి అనుసంధానంతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్‌గా మారిందన్నారు.

# కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో రూ.25 కోట్ల రుణాలు పంపిణీ

- వైసీపీ పాలనలో కేడీసీసీ బ్యాంకులో విపరీతమైన దోపిడీ
- మండిపడ్డ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం



గన్నవరం (చైతన్యరథం): ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు, డ్వాక్రా మహిళలకు మరియు హౌసింగ్ లోన్లకు సంబంధించి సుమారు 25 కోట్ల రూపాయల రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ముఖ్య అతిథులుగా హాజరై KDCC బ్యాంక్‌కు చెందిన ఆరు బ్రాంచ్‌లైన గన్నవరం, హనుమాన్ జంక్షన్, తేలప్రోలు, ఉంగుటూరు, రామవరప్పాడు మరియు సత్యనారాయణపురం బ్రాంచ్‌ల ద్వారా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పానికి అనుగుణంగా సహకార వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ఈ ఏడాది కేడీసీసీ బ్యాంకు ద్వారా సుమారు 8,700 కోట్ల రూపాయల రుణాలను అందించామని తెలిపారు. వ్యవసాయ రుణ పరపతి పెంచడంలో తమ బ్యాంకు రాష్ట్రంలోనే ముందుందని, అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను రైతులకు చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... కేడీసీసీ చైర్మన్ రఘురాం చేతుల మీదుగా నియోజకవర్గానికి 25 కోట్ల రుణాలు అందజేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. గత వైసీపీ పాలనలో కేడీసీసీ బ్యాంకులో విపరీతమైన విధ్వంసం, అవినీతి జరిగిందని ఆయన మండిపడ్డారు. చల్లపల్లి వంటి పల్లెటూరులో లక్ష రూపాయల సెంట్ విలువ ఉన్న భూమిని ఐదు లక్షలకు కొని స్థానిక నాయకులు, అప్పటి చైర్మన్ కలిసి దోచుకున్నారని ఆరోపించారు. మహానుభావులు పాలించిన ఈ బ్యాంకులో జగన్ హయాంలో జరిగినంత అవినీతి ఎప్పుడూ జరగలేదని, దీనిపై హౌస్ కమిటీ వేశామని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. రాబోయే కాలంలో నియోజకవర్గానికి సీడీఎఫ్ కూడా కేటాయించాలని కోరారు. అమరావతిని మారుద్దామనుకున్న జగన్ తన హయాంలో అక్కడ ఒక్క ఇటుక కూడా కదపలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎల్లుండి శాసనసభలో అమరావతిపై ప్రత్యేక తీర్మానం చేసి కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందేలా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# అభిమానుల ఆధ్వర్యంలో వైభవంగా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు




టెక్కలి (చైతన్యరథం): రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని కలిగిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు టెక్కలి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ప్రజాభిమానాన్ని ప్రతిబింబించేలా ఘనంగా సాగాయి. టెక్కలి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. అదేవిధంగా పేదలకు పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేయడం, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా పలు ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి అచ్చెన్నాయుడు ప్రజా సేవ, నాయకత్వం పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై పనిచేసే నాయకుడిగా ఆయనకు అపారమైన ఆదరణ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సేవే తన ధ్యేయమని, మరింత కృషితో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు.

# గ్రామ సీమల్లో తాగునీరు... రూ.20 కోట్లు మంజూరు

- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వెల్లడి



బాపట్ల (చైతన్యరథం): గ్రామ సీమల్లో తాగునీరు సంపూర్ణంగా అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బాపట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సమర్థవంతమైన తాగునీటి ప్రణాళిక సిద్ధమైంది. ఈ వేసవి నాటికి ఈ ప్రణాళిక అమలు చేసేలా కసరత్తు చేస్తున్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషి ఫలితంగా సుమారు 20 కోట్ల రూపాయల పైచిలుకు ఈ పథకాలను పల్లె సీమలకు అందించబోతున్నారు. ఎక్కడా తాగునీటికి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. నీళ్ల కోసం మైళ్ళు నడిచే పరిస్థితి తలెత్తకుండా జలజీవన్ మిషన్ పథకం అందుబాటులోకి తెచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. బాపట్ల నియోజకవర్గంలోని ఎనిమిది గ్రామాల్లో తొలివిడత తాగునీటి పథకాలకు శ్రీకారం చుట్టబోతున్నారు. బాపట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తాగునీరు పుష్కలంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఇంటింటికి కొళాయి పథకాన్ని సత్వరం అమలు చేసేలా అవసరమైన ప్రణాళిక సిద్ధం అవుతుందని చెప్పారు. వేసవికాలంలో ఏ గ్రామం కూడా తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బాపట్ల మండలంలోని ఉప్పల వారి పాలెం గ్రామంలో 45 లక్షలతో తాగునీటి పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. అప్పికట్ల గ్రామానికి 48 లక్షల 60 వేలు, భర్తిపూడి గ్రామానికి ఆరు కోట్ల 30 లక్షల రూపాయలతో తాగునీటి పథకాలు సిద్ధమవుతున్నాయి. మొత్తంగా బాపట్ల మండలంలో ఏడు కోట్ల 23 లక్షల 60 వేల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. కర్లపాలెం మండలంలోని సముద్ర తీర ప్రాంత గ్రామమైన పెదపులుగువారి పాలెంలో మూడు కోట్ల 73 లక్షల 50వేల రూపాయలతో తాగునీటి పథకం రాబోతోంది. ఇదే మండలంలోని నర్రా వారి పాలెం గ్రామంలో 3 కోట్ల 43 లక్షల 50 వేల రూపాయలతో సంపూర్ణమైన తాగునీటి పథకం సిద్ధమవుతోంది. ఈ మండలంలో తాగునీటి పథకాలకు ఏడు కోట్ల 17 లక్షల 30 వేల రూపాయలు మంజూరైనట్లు వివరించారు. పిట్టలవానిపాలెం మండలంలో చందోలు గ్రామంలో 4 కోట్ల 54 లక్షల50 వేల రూపాయలతో తాగునీటి పథకం అమలు కాబోతోంది. అలకాపురం గ్రామంలో 38 లక్షలతో తాగునీటి పథకం, సంగుపాలెం కోడూరు గ్రామంలో ఒక కోటి 1లక్ష 25వేల రూపాయల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద తాగునీటి అవసరాలకు పథకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. పిట్టలవానిపాలెం మండలంలో మొత్తంగా ఐదు కోట్ల 93 లక్షల 75 వేలు మంజూరయ్యాయి. బాపట్ల నియోజకవర్గ మొత్తం మీద 20 కోట్ల 34 లక్షల 65 వేల రూపాయలు మంజూరైనట్లు వివరించారు. బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల్లో ప్రతి గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ గ్రామాల్లో తాగునీటి కోసం తాను చేసిన సిఫార్సుకు స్పందించి సహకరించిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిరోజు మెనూ ప్రకారం కడుపునిండా భోజనం పెడుతున్నారా..?

- విద్యార్థులను ఆరా తీసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలసి నేలపై కూర్చుని భోజనం



మైలవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు జి.కొండూరు జడ్పీ హైస్కూల్లో గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్కూల్ టీచర్లు, సిబ్బందితో కలిసి వంట గదిని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. క్రీడల సామాగ్రిని, ఆట వస్తువులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించి, 15 కిలోల వ్యత్యాసం గుర్తించారు. ఇకపై అంతా సవ్యంగా ఉండాలన్నారు. బోర్డుపై వ్రాసి ఉన్న రోజువారీ భోజన మెనూను పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. కూరలో ఉప్పు కాస్త ఎక్కువైందని గుర్తించి, రుచి విషయంలో జాగ్రత్తగా ఉండాలని వంట నిర్వాహకులకు సూచించారు. ఇకపై పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని వంట నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు మన సొంత పిల్లల్లాగా భావించి వంటలను సిద్ధం చేయాలని సూచించారు. రోజూ భోజనం బాగుంటుందా..? కడుపునిండా మెనూ ప్రకారం అన్నం పెడుతున్నారా? అని విద్యార్థులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రశ్నించారు. ప్రతిరోజూ భోజనం బాగానే ఉంటుందని విద్యార్థులు తెలిపారు. వారానికి ఎన్నిసార్లు గుడ్డు పెడుతున్నారని ప్రశ్నించగా 5 సార్లు గుడ్డు పెడుతున్నారని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు, షూస్ ఇతరత్రా సామాగ్రి బాగున్నాయా..? కూటమి ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు. గతంలో కంటే కూటమి ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు, ఇతరత్రా సామాగ్రి నాణ్యతతో ఉన్నాయని విద్యార్థులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన ఆహారం అందించడంలో అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. భోజన శాల, క్రీడా మైదానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణతో పాటు అంతా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరో వారం రోజుల్లో పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాల సమగ్రాభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్ల కంటే ధీటుగా ఉండాలనే ప్రధాన ఆశయంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆ దిశగా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు మరింత బాధ్యతగా ఉంటూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

# రాజమహేంద్రవరం కల్తీ పాలన ఘటన...

## సమోటోగా తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): జిల్లాలో జరిగిన కల్తీ పాల ఘటనపై NHRC (National Human Rights Commission of India) సుమోటోగా చర్య తీసుకుంది. ఈ ఘటనపై సీఎస్ డీజీపీకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల లోపు ఘటనకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, భవిష్యత్తులో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించింది. కాగా, గత నెల ఫిబ్రవరి 16వ తేదీన రాజమండ్రిలో కల్తీ పాల ఘటన చోటు చేసుకుంది. కల్తీ పాలు తాగి 16 మంది మృతి చెందారు. పాలల్లో ఇథైలిన్ గ్లైకాల్ అనే ప్రమాదకర రసాయనం కలిసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పాలు తాగిన వారిలో వృద్ధులు, చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటనతో తీవ్ర అనారోగ్యం పాలైన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పాల వ్యాపారి ఎ.గణేశ్వరరావును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



# క్రీడాకారుల కలలకు రెక్కలు ఇచ్చే దేవాలయం బీఆర్ స్టేడియం

**◆ రూ.17 కోట్లతో గుంటూరు బీఆర్ స్టేడియం అభివృద్ధి, క్రీడలకు కొత్త ఊపిరి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి స్టేడియంల అభివృద్ధి ఎంతో కీలకమని, యువత క్రీడల్లో రాణించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గుంటూరును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి కట్టుబడి, ఖేలో ఇండియా తరఫున మంజూరైన నిధులతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ స్టేడియంలో ఆధునిక మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన మల్టీ-స్పోర్ట్స్ సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... బీఆర్ స్టేడియం అభివృద్ధి అనేది గుంటూరు ప్రజల చిరకాల వాంఛగా ఉండగా, నేడు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. స్టేడియం అంటే కేవలం మైదానం మాత్రమే కాదు, క్రీడాకారుల కలలకు రెక్కలు ఇచ్చే దేవాలయమని అభివర్ణించారు.

# జగన్ అబద్ధాలకు అడ్డూ అదుపు లేదు

**◆రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చనున్న మిట్టల్ స్టీల్ ప్లాంట్**

**◆ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏ మంచి చేసినా మాజీ ముఖ్యమంత్రి జగన్ మొదట "వేస్ట్" అంటూ దాన్ని నేనే అడ్డుకుంటా అంటాడని, కానీ అదే ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చి, ప్రజల్లో కూటమికి మంచి పేరు వస్తుందని తెలిసిన వెంటనే "ఆ ప్రాజెక్ట్ తెచ్చిందే నేనే" అంటూ ఊసరవెల్లిలా రంగు మారుస్తాడని, జగన్ అబద్ధాలకు అంతే లేదని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విమర్శించారు. అనకాపల్లి జిల్లాలో అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరగడం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని గద్దె అనురాధ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భారీ పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో గొప్ప ముందడుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి కుమారస్వామి పాల్గొనడం రాష్ట్రానికి ఉన్న ప్రాముఖ్యతను చాటిందన్నారు. ఇది కేవలం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలిచే ఉపాధి యంత్రంగా మారబోతుందని గద్దె అనురాధ స్పష్టం చేశారు. ప్రపంచం కుబేరుడైన లక్ష్మీ శ్రీనివాస్ మిట్టల్ లాంటి వారు రూ.1,35,964 కోట్ల రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టారు అంటే దానికి ప్రధాన కారణం చంద్రబాబుకున్న నిబద్ధత, దార్శనికతకు నిదర్శనం అన్నారు.

# ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట (చైతన్యరథం): "గత పాలకుల విధ్వంసంతో ప్రాభవాన్ని కోల్పోయిన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు.. రాష్ట్ర శాశ్వత రాజధానిగా మార్చే క్రతువులో ప్రభుత్వం నేడు తొలి అడుగు వేయడం ప్రజలకు గర్వకారణం. ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం శుభపరిణామం. కూటమి ప్రభుత్వ ప్రజా భీష్టానికి అనుగుణంగా తీసుకున్న నిర్ణయంపై యావత్ తెలుగుజాతి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. అమరావతి చట్టబద్ధతపై కేంద్రప్రభుత్వం కూడా శీఘ్రంగా స్పందించి తన బాధ్యతను సకాలంలో పూర్తిచేయాలని, 5 కోట్ల ప్రజల ఆకాంక్షలను, ఆశలను సాకారం చేయాలని వారి తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే రోజు కోసం ఎంతో ఉత్సుకతగా ఎదురు చూస్తున్నాం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# 22 నెలల్లో రూ.7.66 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**◆ నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే కన్నా**



సత్తెనపల్లి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేదలకు, ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల కోసం చెక్కులను పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. నాణ్యమైన వైద్యం పేదలకు ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గురువారం నియోజకవర్గంలోని పలువురికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఈ 22 నెలలోనే 735మంది లబ్ధిదారులకు రూ.7 కోట్ల 66 లక్షల 84,713 కూటమి ప్రభుత్వం పేదలకు అందించిందని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద భరోసా కల్పించారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిందని, గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని, సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 52మంది లబ్ధిదారులకు మరియు 7గురికి ఎల్ ఓ సి లబ్ధిదారులుకు మంజూరైన 36లక్షల 20 వేల 604రూపాయల విలువ గల చెక్కులను అందించడం జరిగిందన్నారు.

# పోలవరం కుడి ప్రధాన కాలువపై వంతెన నిర్మాణం చేపట్టండి

**◆ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



అమరావతి (చైతన్యరథం): జి.కొండూరు మండలం వెలగలేరులో పోలవరం కుడి ప్రధాన కాలువపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడుని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రైతు సోదరులతో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడ వంతెన లేకపోవడంతో స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... జి.కొండూరు మండలంలో పులివాగు, బుడమేరు, పోలవరం కుడి ప్రధానకాలువ ఒకేచోట కలిసే ప్రాంతంలో రైతులు అవతల ఒడ్డుకు దాటేందుకు ముఖ్యంగా వర్షాకాల సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2010-11 మధ్య కాలంలో, ఆపై దాదాపు 10 మంది వరకు ఇక్కడ నీటిలో మునిగి మృత్యువాత పడ్డారన్నారు. ముఖ్యంగా నర్సాయగూడెం చెరువు కింద వ్యవసాయ భూములు సాగు చేస్తున్న మాగాణి రైతులు వర్షాకాల సమయంలో వెలగలేరు నుంచి ఈ సంగమ ప్రాంతాన్ని దాటే సాహసం చేయలేక దాదాపు 32 కిలోమీటర్లు పైగా రానూ పోనూ ప్రయాణిస్తున్నారని అన్నారు. కొత్తకవులూరు మీదుగా నర్సాయగూడెం చెరువుకు వెళ్లి వస్తూ ఎన్నో వ్యయప్రయాసలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ వంతెన నిర్మించాలని స్థానిక రైతులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారని పేర్కొన్నారు. రైతులు, సామాన్య ప్రజల బహిరంగ ప్రజాప్రయోజనాల నిమిత్తం ఇక్కడ వంతెన నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. చిననందిగామలో కోతులవాగు వద్ద బెడ్ డ్యామ్ శిథిలావస్థకు చేరి గత ఏడాది వరదలకు కొట్టుకుపోయిందన్నారు. బెడ్ డ్యామ్ నూతనంగా నిర్మించే కంటే ఇక్కడ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే సుమారు 1000 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కలుగుతుందన్నారు. దీనికి కూడా నిధులివ్వాలని కోరగా మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు.

# పత్రికా విలువలు గాలికొదిలేసిన సాక్షి... మండిపడ్డ టీడీపీ

**◆విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌పై అవాస్తవ వార్తల ప్రచురుణపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం**

**◆24 గంటల్లో సాక్షి యాజమాన్యం ఎంపీ కేశినేని చిన్నికి క్షమాపణ చెప్పాలని డిమాండ్**



విజయవాడ (చైతన్యరథం): పత్రికా విలువలను గాలికొదిలేసి, వైసీపీ వర్గ ప్రయోజనాల కోసం అవాస్తవాలను ప్రచురిస్తున్న 'సాక్షి దిన పత్రిక తీరుపై విజయవాడలో టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సాక్షి పత్రిక వైసీపీ కరపత్రంలా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక ఆయనపై బురద జల్లడమే పనిగా పెట్టుకుందంటూ ఆరోపించారు. కూటమి పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరుడి ఫోన్ కాల్ డేటా రికార్డులు చేయిస్తున్నారంటూ సాక్షి దినపత్రికలో ఎంపీ కేశినేని శివనాథ్ పరువుకు భంగం కలిగేలా వచ్చిన అసత్య కథనంను నిరసిస్తూ సాక్షి పత్రిక కాపీలను తగలబెట్టి నిరసన తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్‌టౌన్ గణపతిరావు రోడ్డులో గల ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద సాక్షి దినపత్రికలో వచ్చిన అబద్ధపు కథనాలను కండిస్తూ గురువారం టీడీపీ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సాక్షి రాతలను ఖండిస్తూ పత్రిక ప్రతులను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ.... విజయవాడ పార్లమెంట్ స్థానంలో ఎంపీ కేశినేని శివనాథ్ 2.85 లక్షల భారీ మెజారిటీతోనూ, పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరిని 50 వేల పైబడి మెజారిటీతోనూ గత ఎన్నికల్లో ప్రజలు గెలిపించారని గుర్తుచేశారు. గెలిచిన నాటి నుంచే పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి సఖ్యతతో పనిచేస్తున్నారన్నారు. ఎంపీ కేశినేని చిన్నికి లభిస్తున్న ప్రజాధరణ చూడలేక వైసీపీ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భార్య భారతీరెడ్డి ఎండీగా ఉన్న సాక్షి పత్రిక వేదికగా వార్తల రూపంలో అవాస్తవాలను అల్లుతున్నారని విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య విభేదాలు సృష్టించేందుకు 'కాల్ లిస్టు పేరిట అడ్డగోలు కథనాలు రాస్తున్నారన్నారు. ప్రజా నాయకులుగా ఉన్న ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనాచౌదరితో పాటుగా కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని దెబ్బతీసేందుకు సాక్షి పత్రిక ప్రయత్నిస్తోందని, కానీ అటువంటి రాతల వల్ల కూటమి నేతల వేగం తగ్గదని హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా

## మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): అభివృద్దే తన అజెండా అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు . జూన్ పన్నెండుకల్లా సిటీలో చేపట్టిన అభివృద్ధిపనులు పూర్తి చేస్తామన్నారు .గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను అనుభవంతో సీఎం చంద్రబాబు నాయుడు సరిచేస్తున్నారన్నారు. నెల్లూరు నగర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గురువారం మంత్రి నారాయణ చేపట్టిన పర్యటన ఉత్సాహంగా సాగింది. సీఆర్పీ డొంకలో నారాయణ నేత్రజ్యోతి – దంత సురక్ష' ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కంటి పరీక్షలు చేయించుకున్న 12 మందికి అద్దాలను పంపిణీ చేశారు, రాబోయే రెండేళ్లలో 48 వేల మందికి కంటి పరీక్షలు చేయడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం సిటీ నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్కుల జాతర'లో భాగంగా 8వ డివిజన్‌లో 85 లక్షలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పొట్టిశ్రీరాములు పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో జిమ్ చేసి అందరినీ ఉత్సాహపరచడమే కాకుండా, చిన్నారులతో ఆటలాడించి ,వారికి చాక్లెట్లు పంపిణీ చేసి పండగ వాతావరణం నింపారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతుందని, నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధికి 850 కోట్ల నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. నగరంలో 50 వేల చెట్లు నాటి గ్రీన్ సిటీగా మార్చడమే కాకుండా, త్వరలోనే భారీ అడ్వెంచర్ పార్క్, వాటర్ స్పోర్ట్స్ పార్క్ ఏర్పాటు చేస్తామని, 15 ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. మార్కాపురం బస్సు ప్రమాద ఘటన బాధాకరమన్నారు. మృతులకు 5 లక్షల పరిహారాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారన్నారు. గాయపడ్డ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, సిటీ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, డివిజన్ కో క్లస్టర్ హేమంత్ కుమార్, ప్రెసిడెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రాయవరం రోడ్డు ప్రమాదం బాధాకరం

## టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు దిగ్భ్రాంతి

యర్రగొండపాలెం (చైతన్యరథం): మార్కాపురం జిల్లా, రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై యర్రగొండపాలెం టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం శాసనసభ్యుడు, కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్, ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రయాణికులు మృత్యువాత పడటం బాధాకరమన్నారు. అనంతరం మార్కాపురం జిల్లా ఏరియా ఆసుపత్రి వెళ్ళి బాధితులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాద కారణాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ ఘటన బాధిత కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్

## అర్జీలు స్వీకరించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి (చైతన్యరథం): తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన ప్రజా దర్బార్ జరిగింది. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై నుండి అర్జీదారులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను విన్నారు. చిన్న చిన్న సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతానన్నారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపుతాను అని తెలియజేశారు. మరికొన్ని సమస్యలను న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులు ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడవాడలా పార్టీ జెండా ఎగరాలి

## పీ4 అమలు ఏడాది వేడుకపై అధికారులతో సమీక్ష

## మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ జెండా వాడ వాడనా ఎగరాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 29న ఆవిర్భావ దినోత్సవం రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న దానిపై చర్చించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు ప్రతి చోట పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. ఇందులో పార్టీ సానుభూతిపరుల దగ్గర నుంచి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు హాజరుకావాలన్నారు. ముఖ్య నాయకుల ఇళ్ల పై జెండా ఎగురవేయాలని సూచించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళితో పాటు ఇతర కార్యక్రమాలపై సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఇంకా పెండింగ్ లో ఉన్న కమిటీల ఏర్పాటుపై కూడా చర్చించారు. నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను పూర్తి చేయాలని ఇందులో పార్టీ కోసం పని చేసిన వారికి, భవిష్యత్ లో చురుగ్గా పని చేసే వారికి అవకాశం ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లోను చురుకైన బీఎల్ఏ లను నియమించాలన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా.. గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ఉండాలన్నారు. మరోవైపు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4-జీరో పావర్టీ కార్యక్రమం అమలు ఏడాది పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే సునీత సమీక్ష నిర్వహించారు. తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రామ్మోహన్, రాప్తాడు ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. మార్చి 31న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శులు, బంగారు కుటుంబాలు భాగస్వామ్యులు కావాలన్నారు. వారితో పరస్పర చర్చలు నిర్వహించి.. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నదానిపై చర్చించాల్సి ఉంటుందన్నారు. అలాగే మార్గదర్శులకు సత్కార కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. భవిష్యత్ లో ఈ కార్యక్రమంలో మరి కొంత మంది మార్గదర్శులను భాగస్వామ్యం చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వేగాన్ని మేమందుకోలేం

## ఎమ్మెల్యే దగుమాట్టి కితాబు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నెల్లూరు రూరల్ (పజలు ఒకరికి ఓటువేస్తే ఇద్దరు పనిచేస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి కితాబిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లిలో 1 కోటి 51 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్లు, సీసీ డ్రైన్ లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రారంభించారు. నాకంటూ ఇబ్బంది వస్తే నేను అడిగేది ఒకరినే అది శ్రీధరన్ననే. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి. ?? ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి ప్రజల్లో ఉండడం వాళ్ళకి ఇష్టం. నెల్లూరు రూరల్ ప్రజలకు ఇలాంటి నాయకులు దొరకడం వారి అదృష్టం. నెల్లూరు రూరల్ లో ఎప్పుడూ ఏ కార్యక్రమానికి పిలిచినా రావడానికి నేను సిద్ధంగా ఉంటా. అధికారంలోకి వచ్చినతరువాత చంద్రబాబు నాయకత్వంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 2 సంవత్సరాలు పూర్తికాకముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న టెండర్లు పిలిచి ప్రారంభం కావలసిన అభివృద్ధి పనుల విలువ 614 కోట్ల రూపాయలని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వివరించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి జెన్ని రమణయ్య, స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి ఎస్.సి. సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్లు చక్రవర్ధన్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ ఎస్.సి. సెల్ అధికార ప్రతినిధి కృష్ణ, కార్పొరేటర్లు భీమినేని మురహరి, బద్దెపూడి నరసింహగిరి, క్లస్టర్ ఇంచార్జ్ లు మన్నెం పెంచల నాయుడు, కంటే సాయి బాబా, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ లు రాఘవేంద్ర, కోటి రెడ్డి, ఎల్.పి. కృష్ణా రెడ్డి, 24వ డివిజన్ అధ్యక్షులు గుండాల రవి, 25వ డివిజన్ అధ్యక్షులు శేషు యాదవ్, బిజెపి నాయకులు ఎరబోలు రాజేష్, మొగరాల సురేష్, జనసేన నాయకులు గునుకుల కిషోర్, ఉదయ్ పాల్గొన్నారు.

# అనంతపురంలో ఆకస్మిక తనిఖీలు

## కమిషనర్‌తో కలిసి నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): నగరంలో తెల్లవారుజామున ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బైక్ పై మున్సిపల్ కమిషనర్‌తో కలిసి నగరంలో పర్యటించారు. పవర్ ఆఫీస్ వద్ద ఉన్న 6వ సర్కిల్ మస్టర్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. బదిలీ వర్కర్లపై గత కొన్ని రోజులుగా ఫిర్యాదులు రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కొంతమంది బదిలీ వర్కర్లున్నారని గుర్తించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బదిలీ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇది అలవాటైందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని పలు వీధుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి బైక్ పై పర్యటన సాగించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయటంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాతూరు మార్కెట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కమిషనర్ తో కలిసి అన్న క్యాంటీన్‌లో అల్పాహారం తిన్న ఎమ్మెల్యే టిఫిన్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు సహకరించకపోతే నగరం పరిశుభ్రంగా ఉండదన్నారు. చెత్తను వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే ఇవ్వాలని సూచించారు. గత ఐదేళ్లలో మేయర్, కార్పొరేటర్లు ఎప్పుడు జనంలోకి వచ్చింది లేదన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్ రెడ్డి మూసి వేయించాడన్నారు. ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం కార్మికులు తింటున్నారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. నగరంలో మరిన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పారిశుద్ధ్యం మెరుగుపడాలంటే ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కమిషనర్ జశ్వంత్ రావు ప్లాస్టిక్ వినియోగం వల్ల పారిశుద్ధ్య సమస్యలు వస్తున్నాయన్న కమిషనర్‌ప్లాస్టిక్ విక్రయం పై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వాడకం తగ్గించాలని సూచించారు.



# ఆర్డీటీ అధినేతలతో ఎమ్మెల్యే పరిటాల కుటుంబం భేటీ

రాప్తాడు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌కు అనుమతులిచ్చిన నేపథ్యంలో గురువారం అనంతపురంలో ఫెర్రర్ కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబసభ్యులు వెంటరాగా ఆత్మీయంగా కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషితో ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్‌కు గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో ఆ ఆనందాన్ని ఫెర్రర్ కుటుంబంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా గత ఏడాదిగా జరిగిన పరిణామాలన్నింటినీ వారితో చర్చించడం జరిగింది. ఈ జిల్లా తమ కుటుంబం లాంటిదని.. ఇక్కడ సేవా కార్యక్రమాలు ఎప్పటికీ నిరాటంకంగా కొనసాగించాలన్నది ఫాదర్ ఫెర్రర్ ఆశయమని అన్నే ఫెర్రర్ అన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా సాగిన ప్రయాణం అలాగే గత ఏడాదిగా నెలకొన్న సంక్షోభాన్ని ఆన్నే ఫెర్రర్ తో పాటు విశాల ఫెర్రర్, పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలు కొనసాగేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

# ఆర్డీ టీ సేవలు మరింత విస్తృతంగా సాగాలి

## కృతజ్ఞతా ర్యాలీలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర (చైతన్యరథం): రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ)కి ఎఫ్.సీ.ఆర్.ఏ అకౌంట్ ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేసేవిధంగా ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో భారీ కృతజ్ఞతా ర్యాలీ బుధవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. "థ్యాంక్యూ సీఎం చంద్రబాబు", "థ్యాంక్యూ నారా లోకేష్ అన్న" అంటూ ప్లకార్డులు చేతబట్టి మడకశిర పుర వీధుల్లో కాలినడకన రాజు ర్యాలీ చేపట్టారు. మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి మహాత్మా జ్యోతిబాపూలే సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ యువమంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించినప్పుడు, అనంతపురం వచ్చిన సందర్భంలో ఆర్డీటీ సంస్థను పరిశీలించారు. ఆర్డీటీ ఎదుర్కొంటున్న సమస్యలను సంస్థ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా ఉమ్మడి అనంతపురం టీడీపీ ఎమ్మెల్యేలంతా పలుమార్లు విజ్ఞప్తి పత్రాలు ఇవ్వడం, అసెంబ్లీలో సమస్యపై చర్చించడం వంటి చర్యలు తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా , కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కేవలం 20 నెలల వ్యవధిలోనే ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సమస్యను పరిష్కరించారు. దాదాపు 2022 నుండి ఈ సమస్యతో ఆర్డీటీ ఇబ్బందిపడుతుంటే జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టలేదు. కానీ నేడు మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించిన తర్వాత క్రెడిట్ చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేయడం నిజంగా సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డికి ఎదుటి వారి ఆస్తులను, చివరకు కుటుంబ సభ్యుల ఆస్తులను దోచుకునే అలవాటు ఒక్కటే కాదు, చివరకు క్రెడిట్ కూడా దోచుకునే అలవాటు ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. వైసీపీ పాలనతో ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా నష్టపోయాయి, ఇబ్బందుల్లోకి నెట్టబడ్డాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు, తెలియజేశారు. ఆర్టీటీకి ఎప్పుడూ ఇదేవిధంగా అండగా ఉండాలని కోరుతున్నాం అని రాజు అన్నారు. ఆర్డీటీ సంస్థకు కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం ఎలాంటి ఇబ్బంది ఉండదు అని రుజువైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకుూలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజా, మాజీ వైస్ చైర్మన్ ప్రభావతి, ఏపీఐఐసీ డైరెక్టర్ రోళ్లకొండ రామకృష్ణ, ఐదు మండలాల కన్వీనర్లు, సింగిలో విండో ప్రెసిడెంట్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్డీటీకి ప్రభుత్వ సహకారం ఉంటుంది

## బత్తలపల్లిలో ఫాదర్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన శ్రీరామ్
## ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

ధర్మవరం (చైతన్యరథం): లక్షలాది మందికి సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన నేపథ్యంలో ఆయన బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించారు. ఫాదర్ ఫెర్రర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ గత ఐదున్నర దశాబ్దాలుగా అందిస్తున్న సేవ కార్యక్రమాల వలన లక్షల మంది లబ్ధి పొందారన్నారు. అసలు ఆర్డీటీ సాయం పొందని కుటుంబం దాదాపుగా ఉండదన్నారు. కరోనా సమయంలో ఉన్నత వర్గాలు సైతం ఇక్కడ చికిత్సలు పొందారని గుర్తు చేశారు. అలాంటి సంస్థకు కష్టం వచ్చినప్పుడు ఇది ప్రజలకొచ్చిన కష్టంగా ప్రభుత్వం భావించిందన్నారు. మంత్రి నారా లోకేష్ మన ప్రాంత ప్రజలకన్నా ఎక్కువగా ఆర్డీటీతో బంధం పెంచుకున్నారన్నారు. ఆ సంస్థ సేవలకు ఎక్కడా ఆటంకాలు కల్గకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఢిల్లీ స్థాయిలో అనేక సంప్రదింపులు జరిపారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు పరిస్థితిని వివరించి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయ్యేలా చేశారన్నారు. ఈ ప్రకటన తర్వాత ఇన్ని రోజులు ఆందోళన చెందిన పేదలకు నిజమైన ఉగాది, శ్రీరామనవమి పండుగలు వచ్చినట్టుగా భావిస్తున్నారన్నారు. ఆర్డీటీ సంస్థ అందించే సేవకు ఎల్లలు ఉండవని.. వాటికి అంతరాయం కూడా ఉండదన్నారు. ఆ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. అంతే కాకుండా ఆ సంస్థ చేసే కార్యక్రమాల్ని మరింత విస్తృతం చేసేలా ప్రోత్సహిస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.






# గేట్స్ ఆధ్వర్యంలో శ్రమదానం

**❑అడాప్ట్ ఏ రోడ్ కార్యక్రమంతో చెత్త తొలగింపు**

**❑సమాజ సేవలో ఆదర్శంగా సంస్థ**

అట్లాంటా/జార్జియా: గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ (గేట్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన అడాప్ట్ ఏ రోడ్ సేవా కార్యక్రమం అట్లాంటా పరిసర ప్రాంతాల్లో విజయవంతంగా జరిగింది. యువతలో సేవాభావం పెంపొందించేందుకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి విస్తృతంగా స్పందన లభించింది. ఓల్డ్ అట్లాంటా రోడ్ నుంచి బుఫోర్డ్ హైవే వరకు సుమారు 2 మైళ్ల పరిధిలో ఈ శుభ్రత కార్యక్రమం జరిగింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో యువత, వాలంటీర్లు,



కుటుంబసభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రహదారిపై చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా గేట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా గేట్స్ అధ్యక్షులు రమణ గండ్ర మాట్లాడుతూ "సమాజ సేవ ప్రతిఒక్కరి బాధ్యత. యువతలో సేవాభావాన్ని పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం. అడాప్ట్ ఏ రోడ్ -Adopt A Road' కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మా కట్టుబాటును మరోసారి చాటుకున్నామని తెలిపారు. బోర్డు చైర్మన్ జ్యోత్స్న పాలకుర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వాలంటీరుకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ కిర్తిధర్ గౌడ్ చెక్కిళ్ల, జనరల్ సెక్రటరీ రఘువీర్‌రెడ్డి, ట్రెజరర్ రామకృష్ణ గండ్ర, మీడియా సెక్రటరీ చంద్రశేఖర్ అలాటి, బోర్డు సభ్యులు విజయ్ వింజమర కార్యక్రమం విజయవంతంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. "అడాప్ట్ ఏ రోడ్" కార్యక్రమం ద్వారా గేట్స్ సంస్థ సమాజ సేవలో మరో మైలురాయిని సాధించడమే కాకుండా యువతకు ఆదర్శంగా నిలిచింది.








# తెలుగు కెనడా సంఘం ఉగాది వేడుకలు

తెలుగు కెనడా సంఘం ఆధ్వర్యంలో కెనడాలోని గ్రేటర్ టొరంటో నగరం మైఖేల్ పవర్ సెకండరీ స్కూల్, ఎటోబికోలో పరాభవనామ ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను కమిటీ కార్యదర్శి శంకర్ భరద్వాజ పోపూరి ప్రారంభించారు. స్వాతి మన్నెం, మేఘన గుర్రాల, అపర్ణ భరద్వాజ్ పోపూరి, ప్రసన్న గుజ్జుల, శ్రీజ చెట్టిపెల్లి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉదయ గంగాధర్ ఆలపించిన గణేష్ వందనంతో ఉగాది సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ వేడుకలను తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, వ్యవస్థాపక సభ్యుల సహకారంతో విజయవంతం చేశారు. ఈ









కార్యక్రమానికి రియల్టర్ ప్రవీణ్ చిమట స్పాన్సర్‌గా వ్యవహరించారు. పురోహితులు భానుప్రకాష్ పంచాగ శ్రవణం చేశారు. వరుసగా రెండో ఏడాది 13 ఏళ్ల లోపు చిన్నారులకు స్పెల్లింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రవీణ్ చిమట బహుమతులు అందజేశారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. టీసీఏ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ నవీన్ ఆకుల మాట్లాడుతూ స్మాల్ బిజినెస్‌లను ప్రోత్సహించాలని కోరారు. టీసీఏ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ హరి రావుల్ మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సంవత్సర విశిష్టతను వివరిస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది సంబరాలను సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్ప సహకారంతో శ్రీరంబిని కందూరి, మాధురి చతరాజు నాలుగు గంటల పాటు యాంకరింగ్ చేసి ప్రేక్షకులను అలరించా రు. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అనూహ్యమైన స్పందన లభించింది. 113 మంది కళాకా రులు 25 వినూత్నమైన ప్రదర్శనలతో నాలుగు గంటల పాటు ప్రేక్షకులను అలరించారు. గెలిచిన వారందరికీ బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా టీసీఏ విభిన్నమైన విక్రేత స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం, ఉపా ధ్యక్షులు శంతన్ నారెళ్ళపల్లి, కార్యదర్శి శంకర్ భరద్వాజ పోపూరి, సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు, సంయుక్త కార్య దర్శి ప్రణీత్ పాలడుగు, కోశాధికారి రాజేష్ అగ్ర, సంయుక్త కోశాధికారి నాగేశ్వరరావు దలువాయి, డైరెక్టర్లు శ్రీరంజని కందూరి, కోటేశ్వర్ చెడిపెల్లి, శరత్ యరమల్ల పాల్గొన్నారు. అలాగే బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ నవీన్ ఆకుల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు పవన్‌కుమార్ పెనుమచ్చ, మాధురి చాతరాజు, వ్యవస్థాపక కమిటీ చైర్మన్ హరి రావుల్, వ్యవస్థాపక సభ్యులు దేవేందర్ రెడ్డి గుజ్జుల, కోటేశ్వరరావు చిత్తలూరి, సంతోష్ గజవాడ, అఖిలేష్ బెజ్జంకి, శ్రీనివాస తిరునగరి, విజయ్‌కుమార్ తిరుమలపురం, ప్రభాకర్ కంబాలపల్లి, పలువురు సంస్థ శ్రేయోభిలాషులు కూడా పాల్గొన్నారు. పాల్గొన్న వారికి ఉగాది పచ్చడితో పాటు రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ ఉపాధ్యక్షులు శంతన్ నారెళ్ళపల్లి కృతజ్ఞతా వందన సమర్పణతో ఉగాది వేడుకలు ఘనంగా ముగించారు.



# జీటీఏ అట్లాంటా ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం

అట్లాంటా/జార్జియా: గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ అట్లాంటా చాప్టర్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన "సామూహిక శ్రీనివాస కళ్యాణం" కార్యక్రమం కమ్మింగ్ నగరంలోని బంజారా బ్యాంక్వెట్స్‌లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి అట్లాంటా పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు కుటుంబాలతో కలిసి పాల్గొని విజయవంతం చేశారు. ఆలయ వాతావరణాన్ని తలపించేలా అలంకరించిన వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి కళ్యాణ సామగ్రి, ప్రసాదం, అమ్మవారి సారె అందించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తం ఆదాయాన్ని స్థానిక కమ్యూనిటీ సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ మహోత్సవం జీటీఏ సంస్థ సేవా స్ఫూర్తిని ప్రతిబింబించింది. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఈవెంట్ కోఆర్డినేటర్లు అనంత్ జోషి, రమ్య పుచ్చా విశేష కృషి చేశారు. వాలంటీర్లు తమ సమయాన్ని, శ్రమను అంకితం చేసి ప్రతి అంశాన్ని సమర్థంగా నిర్వహించారు. అలాగే స్పాన్సర్లు అందించిన సహకారం కార్యక్రమానికి మరింత బలం చేకూర్చింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్



నేషనల్ ప్రెసిడెంట్ బాపురెడ్డి కేతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నందిని సుంకిరెడ్డి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ రాజేందర్ జనుంపల్లి, జీటీఏ అట్లాంటా చాప్టర్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి గడ్డం పాల్గొన్నారు. జీటీఏ అట్లాంటా చాప్టర్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ చంద్ర సుబ్బగారి, జనరల్ సెక్రటరీ అరుణ్ దార్పల్లి, పాస్ట్ ప్రెసిడెంట్ అరవింద్ కట్టా, విక్రమ్‌రెడ్డి అల్లాల, అనంత్ జోషి, పల్లవి, శ్రీనివాస్ దుర్గం, రమ్య పుచ్చ, బిందియ, రమాకాంత్, కశ్యప్, రోహిత్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# నేడు సీఎంలతో ప్రధాని మోదీ సమావేశం


## యుద్ధ ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలపైనే చర్చ



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్ సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

### ఆ సీఎంలు దూరంగా..

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని, సీఎంల వీడియో కాన్ఫరెన్స్లో తీసుకున్న వివరాలను సీఎస్లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.




# ప్రధాని, ఈసీల పరువుకు భంగం

## సోషల్ మీడియా పోస్టులపై సైబర్ పోలీసుల కేసులు

ఏఐ జనరేటెడ్ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో విపరీతంగా వాడేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ప్రధాని మోదీ, ఎన్నికల కమిషన్పై ఏఐ ఆధారిత వీడియోలు ఎక్స్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే కేరళకు చెందిన సైబర్ పోలీసులు సదరు సామాజిక మాధ్యమంపై కేసు నమోదు చేశారు. "ఆ వీడియోలు ప్రజలను తప్పుదారి పట్టించేలా, దేశ ప్రధాని, ఎలక్షన్ కమిషన్ పరువుకు భంగం కలిగేలా ఉన్నాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపేవిధంగా వాటిని రూపొందించారు. అందుకే వాటిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చింది" అని సైబర్ పోలీసులు వెల్లడించారు. ఎక్స్ సంస్థతో పాటు ఆ ఏఐ వీడియోలు పోస్ట్ చేసిన ఓ యూజర్ ఖాతాపై కూడా తిరువనంతపురంలోని సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్వదేశీ పర్యాటకానికి ఊతం

## పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో టూరిస్టు ప్రాంతాలకు పెరిగిన గిరాకీ



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గల్ఫ్ దేశాల్లో పర్యటక రంగానికి బ్రేక్ పడింది. యుద్ధం వేళ ఆయా దేశాలకు వెళ్లేందుకు పర్యటకులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే భారతీయులు కూడా గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు చేసుకొన్న తమ వేసవి విహారయాత్రలను రద్దు చేసుకుంటున్నారు. దీంతో మన దేశంలోని టూరిస్టు ప్రాంతాలకు డిమాండ్ పెరిగింది. ఈ పరిణామాలు స్వదేశీ పర్యటకానికి ఊతమిస్తున్నాయి. వేసవి సెలవుల్లో అమెరికా, ఐరోపా దేశాలను సందర్శించేందుకు ఇప్పటికే ప్రణాళిక వేసుకొన్న టూరిస్టులు పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి భయపడి ప్రస్తుతం దేశంలోని ప్రముఖ పర్యటక ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు. లద్దాఖ్, రిషికేశ్, శిమ్లా, మనాలీ, షిల్లాంగ్ వంటి శీతల ప్రదేశాలను వేసవిలో సందర్శించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పర్యటకుల్లో దాదాపు 65శాతం మంది దేశంలోని వివిధ ప్రాంతాలను చుట్టేసేందుకు ప్లాన్ చేసుకుంటున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ వంటి ప్రాంతాలకు గతంతో పోలిస్తే ఇప్పుడు 30శాతం బుకింగ్‌లు పెరిగాయి. 23శాతం మంది ఆధ్యాత్మిక పర్యటనలకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే విదేశీ పర్యటనలకు వెళ్లాలనుకునేవారు ఎక్కువగా వియత్నాం, నేపాల్, శ్రీలంక, ఇండోనేసియా, సింగపూర్, థాయ్‌లాండ్ ప్రాంతాలను ఎంచుకుంటున్నట్లు ట్రావెల్ ఏజెన్సీలు గణాంకాలు తెలిపాయి.

# శ్రీవారికి భారీగా విరాళాలు

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుకు భారీ విరాళం అందింది. ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మర్రి వెంకటరెడ్డి, మర్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తితిదే ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి విరాళం చెక్కును అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన లియాన్ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ అధినేత కంది అశోక్ కుమార్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడకు ఆ



# ఒకే రకంపేర్లతో ఓటర్లకు ఇంకాటం...అభ్యర్థులకు ప్రాణసంకటం

## కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో గందరగోళం

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో పేర్లతో పెద్ద చిక్కులే వచ్చి పడుతున్నాయి. కేరళలోని కొన్నిచోట్ల ఒకే పేరున్న అభ్యర్థులు బరిలోకి దిగడంతో ఓటర్లలో సందిగ్ధం నెలకొనే అవకాశముంది. ఇది కీలక నేతలకు తలనొప్పిగా మారింది. ఈ రాష్ట్రంలో సోమవారంతో నామినేషన్ల గడువు. ముగిసింది. ఒకే పేర్లతో బరిలో ఉన్న అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోకపోతే ప్రధాన అభ్యర్థులకు కష్టాలు తప్పేలా లేవు. అసలే గట్టి పోటీ నెలకొన్న పరిస్థితుల్లో డమ్మీ అభ్యర్థులకు పడే ఓట్లు తమను దెబ్బతీస్తాయా అనే ఆందోళన వారిలో నెలకొంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్.. అదే పేరుతో ఉన్న స్వతంత్ర అభ్యర్థివల్ల ఇబ్బంది పడే అవకాశముంది. ఆయన పోటీ చేస్తున్న ధర్మదామ్లో స్వతంత్ర అభ్యర్థి ఏఎం విజయన్ బరిలో ఉన్నారు. దీంతో బ్యాలెట్ పత్రాల్లో అయోమయం నెలకొనే అవకాశముంది. అంబాలపుజలో సీపీఎం రెబల్ పోటీ చేస్తున్న జి.సుధాకరను పోటీగా సుధాకరన్ అనే మరో అభ్యర్థి బరిలో ఉన్నారు.హరిపాద్ లో సీనియర్ కాంగ్రెస్ నేతకు పోటీగా రమేశ్ అనే అభ్యర్థి బరిలో నిలిచారు. బేపర్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి అన్వర్.. నలుగురు అన్వర్లతో తలపడాల్సి వస్తోంది. అదే నియోజకవర్గంలో పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ మహమ్మద్ రియాస్ టీటీ, మహమ్మద్ రియాస్ పీసీ అనే పేర్లతో ఉన్న అభ్యర్థులు బరిలో ఉన్నారు. కలమస్సేరిలో మంత్రి పి. రాజీవ్పై స్వతంత్ర అభ్యర్థి రాజీవ్ పోటీ చేస్తున్నారు. తిరువంబాడిలో ముస్లిం లీగ్ నేత కాసింపై ఇద్దరు కాసింలు పోటీ చేస్తున్నారు. పట్టియూర్కావులో ఎమ్మెల్యే వీకే ప్రశాంత్పై కె.ప్రశాంత్ పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్ నేత మురళీధరన్పై పి. మురళీధరన్ పోటీకి దిగారు. కోయిలాండిలో కాంగ్రెస్ నేత ప్రవీణ్ కుమార్పై ప్రశాంత్ కుమార్ పోటీ చేస్తున్నారు.ఇరింజలకుండలో కాంగ్రెస్ నేత థామస్ ఉన్నియాదన్పై థామస్ అనే పేరుగల వ్యక్తి పోటీకి దిగారు. మంత్రి పి.ప్రసాద్ రాజేంద్ర ప్రసాద్ బరిలోకి దిగారు.

# గమ్యం ఎరుగని ఎయిర్ ఇండియా విమానం

## ఏడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు, బయలుదేరిన చోటే ల్యాండింగ్




దేశ రాజధాని ఢిల్లీ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం చివరకు బయల్దేరిన చోటే ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. సాంకేతిక కారణంతో సౌదీ అరేబియా గగనతలం నుంచి అది వెనుతిరగాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం 6.13 గంటల సమయంలో ఢిల్లీ నుంచి బయల్దేరిన ప్రయాణికుల విమానం లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావాల్సి ఉంది. కానీ సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించిన తర్వాత అది వెనుతిరిగి, మధ్యాహ్నం ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. అప్పటికే అది 3,300 కిలోమీటర్లు ప్రయాణించింది. సౌదీ నుంచి లండన్‌కు వెళ్లాలంటే ఆరు నుంచి ఏడు గంటల సమయం పడుతుంది. అయితే ఇలా అకస్మాత్తుగా వెనుతిరగడానికి సాంకేతిక సమస్య కారణమని తెలుస్తోంది. "ఎయిరిండియా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే ప్రస్తుతం సాంకేతికంగా పూర్తిస్థాయి తనిఖీలు చేస్తున్నాం. అవి పూర్తవడానికి కొంచెం సమయం పడుతుంది" అని విమానయాన సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. విమానంలో శబ్దాలు వినిపించడం వల్లే వెనక్కి మళ్లించినట్లు సమాచారం. పది రోజుల క్రితం ఇదే విమానాన్ని దారిమళ్లించారు. మార్చి 15న ఢిల్లీ నుంచి న్యూయార్క్ బయల్దేరిన విమానాన్ని ఐర్లాండ్‌కు మళ్లించడం గమనార్హం. అప్పుడు సాంకేతిక సమస్యే కారణమని సంస్థ వెల్లడించింది.

# మిత్రదేశాలకే అనుమతులు

## హర్మూజ్‌లో నౌకా రవాణాపై ఇరాన్ - మిత్రుల జాబితా విడుదల చేసిన ఇరాన్



హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయి. దీంతో జలసంధిని తెరవాలని ఇరాన్‌కు విజ్ఞప్తులు వస్తున్నాయి. తమ మిత్రదేశాలకు మాత్రమే ఈ జలసంధి నుంచి నౌకల రవాణాకు అనుమతులు మంజూరు చేస్తామని ఇరాన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మిత్రదేశాలు, శత్రుదేశాల జాబితాను విడుదల చేసింది. ప్రధానంగా ఐదు దేశాల్ని మిత్రదేశాలుగా పేర్కొంది. వాటిలో ఇండియా కూడా ఉండటం విశేషం. ఇండియా, చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాక్ దేశాల్ని మిత్ర దేశాలుగా పేర్కొంది. ఈ దేశాలకు చెందిన నౌకల్ని హార్ముజ్ జలసంధి గుండా అనుమతిస్తామని ఇరాన్ తెలిపింది. ఇప్పటికే రెండు నౌకలు బయల్దేరాయని వెల్లడించింది. అలాగే, బంగ్లాదేశ్ నౌకల్ని కూడా అనుమతిస్తామని చెప్పింది. ఈ దేశాలు ఇప్పటికే తమతో మాట్లాడాయని, తమతో సమన్వయం చేసుకుంటాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి అన్నారు. భవిష్యత్తులోనూ ఈ దేశాలకు సహకారం అందిస్తామని, యుద్ధం ముగిసిన తర్వాత కూడా సహాయం కొనసాగుతుందని చెప్పారు. మిత్రదేశాలతోపాటు తాము అనుమతించేది లేని శత్రుదేశాల జాబితాను కూడా ఇరాన్ ప్రకటించింది. ఈ జాబితాలో అమెరికా, ఇజ్రాయెల్, యుద్ధంతో సంబంధం ఉన్న కొన్ని గల్ఫ్ దేశాలు, యుద్ధంలో కీలక పాత్ర పోషించిన దేశాలతో సంబంధాలు కలిగి ఉన్న కూటమి దేశాలున్నాయి. ఈ దేశాలకు చెందిన నౌకల్ని అనుమతించబోమని అరాగ్చి స్పష్టం చేశారు.

ప్రస్తుతం తమ దేశం యుద్ధం చేస్తోందని, యుద్ధం సమయంలో శత్రుదేశాల నౌకల్ని అనుమతించబోమని, అయితే, ఇతరులకు మాత్రం అనుమతి ఉంటుందన్నారు. మిత్రదేశాల నౌకలు ఈ మార్గం గుండా వెళ్లాలన్నా తగిన నిబంధనలు పాటించాల్సిందే. పూర్తి సమన్వయం తర్వాతే నౌకల్ని అనుమతిస్తారు. ఇప్పటికే కొన్ని నౌకలకు అనుమతి లభించింది. ఈ విధానం సంక్షోభం తర్వాత కూడా కొనసాగుతుంది. మిత్రదేశాలకు ఎప్పటికీ హార్ముజ్ జలసంధి అందుబాటులో ఉంటుంది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై ఇకనుంచి టోల్ వసూలు చేస్తామని ఇరాన్ ప్రకటించింది. ఇప్పటికే కొన్ని నౌకలు టోల్ చెల్లించినట్టు సమాచారం.

# నామాట సీరియస్‌గా తీసుకోండి

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్ యుద్ధం ముగింపు కోసం ప్రయత్నాలు జరుగుతోన్నవేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. చర్చల విషయంలో ఇరాన్ వింతగా ప్రవర్తిస్తోందన్నారు. ఆ దేశం ఒప్పందం కోసం ప్రాధేయపడుతూనే.. బయటకు మాత్రం అంగీకరించడం లేదన్నారు. "వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమై, తిరిగి పుంజుకునే అవకాశం లేకుండా పోయినందున అలా వేడుకోవాల్సిందే. అయినప్పటికీ, వారు కేవలం మా ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు సీరియస్‌గా వ్యవహరించడం మంచిది. ఆలస్యమైతే.. వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. దాని పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయి" అని సామాజిక మాధ్యమం ట్రుత్‌లో ట్రంప్ పోస్టు చేశారు. కొన్నిగంటల ముందు కూడా ట్రంప్ ఇవే వ్యాఖ్యలు చేశారు. రిపబ్లికన్ పార్టీ విరాళాల సేకరణ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ..



"యుద్ధం ముగింపు విషయంలో చర్చలు జరుపుతున్నాం. ఆ ఒప్పందం కోసం ఇరాన్ ప్రాధేయపడింది. కానీ, ఆ విషయాన్ని వారు బయటకు చెప్పట్లేదు. ఎందుకంటే సొంత ప్రజల చేతుల్లోనే హత్యకు గురవుతారని భయపడుతున్నారు" అని అన్నారు. మరోవైపు ఇరాన్‌నుంచి భిన్నమైన స్పందన వచ్చింది. అమెరికా ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, ఘర్షణల ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం లేదని ఆ దేశ విదేశాంగమంత్రి స్పష్టం చేశారు.

**నాటో దేశాలు ఏమీ చేయట్లేదు: ట్రంప్**

ఇరాన్ యుద్ధం విషయంలో నాటో దేశాల నుంచి ఎలాంటి మద్దతు లభించకపోవడంపై ట్రంప్ మరోసారి తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. "ఇప్పటికే మిలిటరీ పరంగా తీవ్రంగా నష్టపోయిన ఇరాన్ విషయంలో అమెరికాకు నాటో దేశాలు ఏమాత్రం సహకరించడం లేదు. నాటోనుంచి ఎలాంటి అవసరం లేదు. కానీ, ఇలాంటి ముఖ్యమైన సమయంలో వారు ప్రవర్తించిన తీరును ఎప్పటికీ మర్చిపోం" అని మరో పోస్టు చేశారు.

# రష్యానుంచి ఇరాన్‌కు డ్రోన్లు

## - ఘర్షణలవేళ అంతర్జాతీయ మీడియాలో కథనాలు



అమెరికా-ఇజ్రాయెల్‌తో యుద్ధం చేస్తోన్న ఇరాన్‌కు రష్యానుంచి సహాయం అందుతున్నట్టు తెలుస్తోంది. ఆ దేశానికి పుతిన్ ప్రభుత్వం దశలవారీగా డ్రోన్లను డెలివరీ చేస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెలాఖరుకు ఆ రవాణా పూర్తికానుందని వెల్లడించాయి. డ్రోన్లతోపాటు ఆహారం, ఔషధాలను కూడా పంపిస్తోందని రాసుకొచ్చాయి. "ఇరాన్ అభివృద్ధి చేసిన డ్రోన్లను రష్యా తయారు చేస్తోంది. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో ఉపయోగిస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ షిప్‌మెంట్లు చేస్తోంది" అని పశ్చిమదేశాల నిఘా సమాచారాన్ని ఉటంకించాయి. అమెరికా యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్‌కు రష్యా 'రియల్ టైమ్ ఇంటెలిజెన్స్' సహకారం అందిస్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేస్తోందని వాటి సారాంశం. ఇక తాజా కథనాలపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి స్పందించారు. "ప్రస్తుతం చాలా నకిలీ వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఒకటి మాత్రం వాస్తవం. ఇరాన్ నాయకత్వంతో మా సంప్రదింపులు కొనసాగిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

**ఇరాన్‌లోని రష్యా ఉద్యోగులు వెనక్కి..**

ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌నుంచి తన ఉద్యోగులను రష్యా వెనక్కి రప్పించింది. మంగళవారం ఈ ప్లాంట్‌పై క్షిపణి పడిన నేపథ్యంలో 163మంది సిబ్బందిని అక్కడినుంచి తరలించింది. ఈ ప్లాంట్‌ను నిర్మించింది రష్యానే. మిగతా యూనిట్ల నిర్మాణం కోసం అక్కడ కొందరు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి అక్కడ కార్యకలాపాలను నిలిపివేసింది.

# బందర్ అబ్బాస్‌పై ఇజ్రాయెల్ దాడి

## ఇరాన్ నౌకాదళ కమాండర్ అలీ రెజా మృతి



పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇవాళ ఇరాన్‌కు మరో దెబ్బ తగిలింది. బందర్ అబ్బాస్ తీరప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ నౌకాదళ కమాండర్ అలీ రెజా తంగ్సిరి మరణించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ అధికారిని ఉటంకిస్తూ ఆ దేశ మీడియా నివేదిక సమర్పించింది. కాగా ఇరాన్‌తో యుద్ధానికి ఐదు రోజులపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరామం ప్రకటించారు. చర్చల ఫలితాలను బట్టి తదుపరి నిర్ణయం ఉంటుందని మూడు రోజుల క్రితం ప్రకటించారు. అయితే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం మాత్రం కొనసాగుతున్నది. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధికి సమీపంలోని బందర్ అబ్బాస్ ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడి జరిపింది. ఈ దాడిలో ఇరాన్ నేవీ కమాండర్ అలీ రెజా మృతి చెందారని తెలుస్తోంది. అలీ రెజా తంగ్సిరి 2018 నుంచి నౌకాదళ కమాండర్‌గా ఉంటున్నారు. ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేయడంలో రెజా కీలకపాత్ర పోషించినట్లు భావిస్తున్నారు.

# రష్యా చమురు తీసుకెళ్తున్న నౌకపై నల్ల సముద్రంలో దాడి



నల్లసముద్రంలో రష్యా చమురు రవాణా చేస్తున్న నౌకపై దాడి జరిగింది. గురువారం తెల్లవారుజామున ఘటన జరిగినట్టు తుర్కియే రవాణా మంత్రి అబ్దుల్ ఖాదిర్ వెల్లడించారు. "తుర్కియే కంపెనీ ఆధ్వర్యంలో విదేశీ జెండాతో వెళ్తున్న నౌక అది. అది రష్యానుంచి ముడి చమురు తీసుకొస్తోంది. దాని ఇంజిన్ రూంలో పేలుడు సంభవించినట్టు మా ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌కు సమాచారం వచ్చింది. ఇంజిన్ రూమ్ లక్ష్యంగా ఆ దాడి జరిగింది. అది డ్రోన్ కాకపోవచ్చు. అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెహికిల్ (సిబ్బంది లేకుండా నీటి ఉపరితలంపై ప్రయాణించే పడవ లేక నౌక. దీనిని రిమోట్‌తో నియంత్రిస్తారు) కావొచ్చు" అని మంత్రి వెల్లడించారు. బాస్ఫరస్ జలసంధికి 30 కి.మీ. దూరంలో దాడి జరిగింది. ఆ నౌకపై ఉన్న జెండా సియెర్రా లియోన్ దేశానిదని తెలుస్తోంది.

## 'ఖర్గ్'లో ఇరాన్ మందుపాతరలు

ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్ అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్టు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలనూ తరలిస్తున్నట్టు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. "పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం (ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి) సహకారంతో ద్వీపాలను ఆక్రమించుకోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం" అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు.

అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. "పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండి" అని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.

# సిరీస్ దక్షిణాఫ్రికా వశం

## ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై విజయం - సంగక్కర రికార్డ్ బ్రేక్ చేసిన వికెట్ కీపర్



క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 3-2తో సొంతం చేసుకొంది. బుధవారం జరిగిన ఆఖరి, ఐదో టీ20లో దక్షిణాఫ్రికా 33 పరుగులతో గెలిచింది. తొలుత దక్షిణా ఫ్రికా 20 ఓవర్లలో 187/4 స్కోరు చేసింది. కానర్ ఎస్టర్‌హుజెన్ (75) అర్ధ శతకంతో అదరగొట్టగా.. హెర్మన్ (35), ముల్డర్ (31) రాణించారు. ఛేదనలో కివీస్ ఓవర్లన్నీ ఆడి 154/8 స్కోరుకే పరిమితమైంది. జాకబ్స్ (36), రాబిన్సన్ (25) టాప్ స్కోరర్లు. కొట్జీ, ముల్డర్, బార్ట్‌మన్ తలో 2 వికెట్లు దక్కించు కొన్నారు.

**నాలుగో స్థానంలో బ్యాటింగ్.. 75 పరుగులు**

ఈ ఐదో టీ20 మ్యాచ్‌లో ప్రొటీస్ ప్లేయర్ ఎస్తురూజెన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఎస్తురూజెన్ 33 బంతుల్లో 75 పరుగులు సాధించాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ప్పటికీ ఎస్టర్‌హుయిజెన్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిం చాడు. ఈ క్రమంలో అంతర్జా తీయ టీ20లలో న్యూజిలాండ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన నాన్ ఓపెనింగ్ వికెట్ కీపర్, బ్యాటర్‌గా చరిత్రకె క్కాడు. శ్రీలంక దిగ్గజం కుమార్ సంగక్కర 2009లో నెలకొల్పిన రికార్డును ఎస్తురూజెన్ బ్రేక్ చేశాడు. 2009లో సంగక్కర కివీస్‌పై 69 పరుగులు చేశాడు. తాజాగా ఎస్తురూజెన్ 75 పరుగులు చేశా డు. ఈ ప్రొటీస్ ప్లేయర్ కంటే ముందు ఏ ఆటగాడు కివీస్‌పై 70 పరుగుల మార్కును దాటకపోవడం గమనార్హం. న్యూజి లాండ్‌పై కాకుండా ఓవరాల్‌గా నాలుగో స్థానం లేదా అంతకంటే ముందు స్థానంలో బ్యాటింగ్ చేసిన వికెట్ కీపర్ బ్యాటర్లలో అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదు చేసిన వారిలో ఎస్టర్‌హుయిజెన్ రెండవ వ్యక్తి. 2022లో కటక్‌లో భారత్‌పై 81 పరుగుల ఇన్నింగ్స్‌తో సౌతాఫ్రికా ఆటగాడే హెన్రిచ్ క్లాసెన్ టాప్‌లో ఉన్నాడు. ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు సౌతా ఫ్రికా జట్టు న్యూజిలాండ్‌కు వెళ్లింది. ఈ సిరీస్‌లో ఎస్తురూజెన్ రెండు అర్ధ శతకాలతో కలిపి మొత్తంగా 200 పరుగులు స్కోరు చేశాడు.

## ఉప రాష్ట్రపతిని కలిసిన లాక్రాస్ కెప్టెన్ అనుదీప్



న్యూఢిల్లీ: భారత లాక్రాస్ పురుషుల జట్టు కెప్టెన్ అనుదీప్ రెడ్డి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. తెలంగాణకు చెందిన అనుదీప్ సారథ్యంలో భారత జట్టు ఇటీవల ఆసియా లాక్రాస్ చాంపియన్‌షిప్‌లో చారిత్రక స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. ఆసియా పోటీలలో పసిడి పతకంతో భారత ఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింప జేసిన అనుదీప్‌ను ఉప రాష్ట్రపతి అభినందించారు. వచ్చే అక్టోబరులో ఆస్ట్రేలియాలో జరిగే ఆసియా పసిఫిక్ కాంటినెంటల్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లోనూ భారత జట్టు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.

## 'రాజస్థాన్' అమ్మకం..

### వార్న్ కుటుంబానికి జాక్‌పాట్!





న్యూఢిల్లీ: ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్‌ను విక్రయిస్తే.. ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం, దివంగత షేన్ వార్న్ కుటుంబానికి దాదాపు రూ.460 కోట్ల జాక్‌పాట్ తగిలింది. వార్న్ ముందు చూపు వల్లే ఇదంతా జరిగిందనే టాక్ నడుస్తోం ది. రాజస్థాన్‌ను అమెరికా టెక్ వ్యాపారవేత్త కల్ సోమానీ కన్సార్టియం రూ. 15,300 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులో వార్న్‌కు 3 శాతం వాటా ఉంది. 2008లో రాయల్స్ ఫ్రాంచైజీ కెప్టెన్, మెంటార్, క్రికెట్ కార్యకలాపాల పర్యవేక్షకుడిగా వార్న్‌ను ఫ్రాంచైజీ నియమించు కొంది. ఆ సమయంలో అతడు ఓ సూపర్ డీల్ కుదుర్చుకు న్నాడు. తన ఫీజుతోపాటు తానాడిన ప్రతి ఏడాదికి 0.75 శాతం వాటా ఇవ్వాలనే ఒప్పందం చేసుకొన్నాడు. వార్న్ నాలుగు సీజన్లపాటు రాజస్థాన్ తరఫున ఆడడంతో.. అది మొత్తం 3 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో వార్న్ కుటుం బం ఆ వాటాను విక్రయిస్తే రూ. 450 నుంచి 460 కోట్ల వరకు దక్కించుకొనే అవకాశం ఉంది. అయితే, ఈ ఒప్పందానికి బీసీసీఐ ఆమోదం తీసుకోవాలి. షేన్ వార్న్ 2022లో గుండెపోటుతో మరణించాడు.

# ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లు ఇవే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) 2026 సీజన్‌కు సర్వం సిద్ధమైంది. మార్చి 28 నుంచి ఈ లీగ్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూ రు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ ప్రారంభ మ్యాచ్‌కు చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. మార్చి 29న ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ తలపడనున్నాయి. ఇప్పటివరకు ముంబై ఐదు సార్లు, కోల్‌కతా మూడు సార్లు ఐపీఎల్ టైటిల్స్‌ను అందుకున్నాయి. ఈ సారి ఐపీఎల్ ట్రోఫీని ఎవరు గెలుస్తారని అందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లపై పలువురు వివిధ అభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు. అలానే భారత మాజీ ఓపెనర్ అభినవ్ ముకుంద్ కూడా ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లపై అంచనా వేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న బెంగళూరు జట్టు ఈసారి కూడా ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని అతడు అభిప్రాయపడ్డాడు. కాగా గతేడాది 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత 2025లో ఆర్సీబీ జట్టు తొలి ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన పంజాబ్ కింగ్స్ సైతం ఈసారి ప్లే ఆఫ్స్‌లో అడుగుపెడుతుందని ముకుంద్ జోస్యం చెప్పాడు. ఈ రెండు జట్లతో ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుతుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇక నాలుగవ ప్లే ఆఫ్ జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్‌ను ముకుంద్ ఎంచుకున్నాడు. ఈ సీఎస్కే గత రెండు సీజన్లలో తీవ్ర ఒడిదుడు కులు ఎదుర్కొంది. గత రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిం చలేక పోయింది. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన చెన్నై సూపర్ కింగ్స్ 2025 సీజన్లో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తూ.. పాయింట్ల పట్టికలో చిట్టచివరి స్థానంలో నిలిచింది.




# ఆర్సీబీకి అందేనా మళ్లీ!




ఐపీఎల్ డిఫెండింగ్ చాంప్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) పేపర్‌పై బలంగా సమతుల్యంగా కనిపిస్తోంది. కానీ, వాస్తవంలో ఆ టీమ్ పరిస్థితి మరోలా ఉంది. గాయాలు, పోటీ క్రికెట్‌కు దూరంగా ఉన్నప్లేయర్లతో ఇబ్బందులను ఎదుర్కొంటోంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టుకు ప్రధాన ఆకర్షణ. 2025 సీజన్‌లో ఎవరి పాత్ర ఏంటో స్పష్టంగా తెలియడంతో.. అందరూ సమష్టిగా ఆడారు. దీంతో ఆర్సీబీ తొలిసారి టైటిల్ కలను నెరవేర్చుకొంది. కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకొన్నా.. ఈసారి మాత్రం జట్టు అంచనాలను అందుకొంటుందా? అనే అనుమానం కలుగుతోంది. గతేడాది బెంగళూరుకు టైటిల్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన పేసర్ హాజెల్‌వుడ్ ఫిట్‌నెస్ లేమితో కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండడం ఆందోళన కలిగించే విషయం. టైటిల్ నిలబెట్టుకొనేందుకు ఆరంభం నుంచే అదరగొట్టాల్సిన బెంగళూరు.. ఆదిలోనే సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి.

**ప్రధాన బలం**

ఆర్సీబీ ప్రధాన బలం సమతుల్యతే. గతంలో బ్యాటింగ్ బలంతో సాగిన జట్టు.. టైటిల్ నిరీక్షణకు తెరదించేందుకు వ్యూహాత్మ నిర్ణయాలు తీసుకొంది. కోర్ టీమ్‌ను రిటైన్ చేసుకొన్న బెంగళూరు.. మినీ వేలంలో లోటుపాట్లను సవరించుకొంది. సాల్ట్, కోహ్లీ టాపార్డర్ బలంగా కనిపిస్తుండగా.. కెప్టెన్ రజత్ పటీదార్, క్రునాల్ పాండ్యాతోపాటు రొమారియో షెపర్డ్‌లాంటి ఫినిషర్లతో బ్యాటింగ్ బలంగా ఉంది. ఇక, బౌలింగ్ విభాగంలో దూకుడుతో పాటు అనుభవానికి పెద్దపీట వేశారు. గాయం నుంచి కోలుకొని హాజెల్‌వుడ్ జట్టులోకి వస్తే పేస్ దాడి మరింత పదునుతేలనుంది. క్లిష్టసమయాల్లో కూడా ఒత్తిడి గురికాకుండా నిలకడగా ఆడుతుండడం ఆర్సీబీకి ప్లస్‌గా మారింది.

**బలహీనతలు**

జట్టులో చాలామంది ఆటగాళ్లకు మ్యాచ్ ప్రాక్టీస్ సరిగా లేదు. విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్ పోటీ క్రికెట్ ఆడి నెలలవుతోంది. జనవరిలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో విరాట్ బరిలోకి దిగాడు. పేసర్ భువనేశ్వర్ కూడా ముస్తాక్ అలీ టోర్నీ తర్వాత మ్యాచ్‌లు ఆడలేదు. ఇలా ప్లేయర్లు గాడిలో పడేందుకు కొంత సమయం తీసుకొంటే.. అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే చాన్సుంది. బెంగళూరు బౌలింగ్ ఎక్కువగా హాజెల్‌వుడ్‌పైనే ఆధారపడడం కూడా బలహీనతగా మారింది. పైగా డిఫెండింగ్ చాంప్ అనే అంచనాలు కూడా ఒత్తిడి పెంచేలా ఉన్నాయి.

**అంచనా**

ఆల్‌రౌండర్లు అధికంగా ఉండడంతో జట్టు ఎలాగోలా నెట్టుకొస్తుందని భావిస్తున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌ను భయపెట్టిన బెథెల్ లాంటి ఆటగాడితో జట్టులో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. క్రమంగా పుంజుకొని మరోసారి నాకౌట్ చేరగలదనే లెక్కలు వేస్తున్నారు.

**జట్టు**

బ్యాటర్లు: రజత్ పటీదార్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జోర్డాన్ కాక్స్.

# 2026-27 హోం సీజన్ షెడ్యూల్ రిలీజ్

### నాలుగు జట్లతో 22 మ్యాచ్‌లు



టీమిండియాకు సంబంధించి 2026-27 హోం సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ గురువారం విడుదల చేసింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు పర్యటనకు వస్తా యి. 17 వేదికల్లో మొత్తం 22 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగను న్నాయి. వీటిల్లో 9 వన్డేలు, 8 టీ20లు, 5 టెస్టులు ఉన్నాయి. 2026-27 హోం సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో ప్రారంభమై.. 2027 మార్చి 3తో ముగుస్తుంది. టీమిండియా విండీస్ జట్టుతో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. వన్డేలు త్రివేండ్రం, గౌహతి, న్యూ చండీగఢ్‌లో.. టీ20లు లఖ్‌నవూ, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో జరుగుతాయి. వెస్టిండీస్ తర్వాత డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటి స్తుంది. ఈ జట్ల మధ్య 3 వన్డేలు, 3 టీ20లు జరగనున్నాయి. వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో జరుగనుండగా.. టీ20లు రాజ్‌కోట్, కటక్, పూణేలో షెడ్యూల్ అయ్యాయి. ఇక 2027 జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ రెండు జట్ల మధ్య కోల్‌కతా, హైదరాబాద్, ముంబై వేదికగా మూడు వన్డేలు జరగనున్నాయి. ఈ హోం సీజన్‌లో అత్యంత ప్రతి ష్ఠాత్మకమైన భాగం ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ. ఐదు టెస్టుల ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ 21వ తేదీ నుంచి నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. తరువాతి మ్యాచ్‌లు చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లో జరుగుతాయి. మొత్తంగా ప్రపంచ కప్ 2027 లక్ష్యంగా వన్డేల్లోనే కొనసాగుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను తొమ్మిది మ్యాచుల్లో చూసే అవకాశం ఉంది. భారత కాలమానం ప్రకారం టీ20లు రాత్రి 7 గంటలకు, వన్డేలు మధ్యాహ్నం 2 గంటలకు, టెస్టులు ఉదయం 9.30 గంటలకు మొదలవుతాయి.

చైతన్య రథం


# సినిమా

శుక్రవారం 27 మార్చి 2026 X

## బావగార్లు కాదు, అన్నయ్యలే!




పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల సోషల్ మీడియాలో అడుగు పెట్టడంతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రీసెంట్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన ఆమెకు మొదటి రోజే అద్భుతమైన స్పందన లభించింది. అకౌంట్ ప్రారంభించిన కొన్ని గంటల్లోనే లక్షల్లో ఫాలోవర్స్ చేరడం విశేషంగా మారింది. అన్నా కొణిదెల చేసిన పోస్టులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆమె రీసెంట్‌గా షేర్ చేసిన ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భర్త కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని వివరించి న ఆమె,మెగాస్టార్ చిరంజీవి, నాగబాబుల గురించి ప్రత్యేకంగా స్పందించారు. దాదాపు పదిహేనేళ్ల క్రితం కుటుంబం లోకి వచ్చినప్పుడు ఎలా కలిసిపోవాలో తెలియలేదు. ఎవరిని ఏమని పిలవాలో అర్థం కాలేదు. అందుకే నా భర్తను అను సరించి అన్నయ్య, చిన్న అన్నయ్య అని పిలవడం ప్రారంభించాను. మొదట అది మాట మాత్రమే... కానీ తర్వాత అది నా మనసులోని భావంగా మారింది. నాకు సోదరుడు లేకపోయినా,జీవితం నా కోసం ఇద్దరిని ఇచ్చిందంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు.ఈ పోస్ట్ మెగా అభిమాను లను కదిలించడంతోపాటు, కుటుంబ విలువలను ప్రతిబింబిస్తోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె మొదటి పోస్టు తన వ్యక్తిగత పరిచయం గురించి ఉండగా, రెండో పోస్టులో పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంది.



## పెద్ది.. బిగ్ ట్రీట్‌కి రెడీ

రామ్‌చరణ్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ సినిమానే పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న సినిమాపట్ల అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే ఈ మార్చ్ 27న రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా ఓ బిగ్ ట్రీట్‌ని ఆశిస్తున్నారని తెలిసిందే. మరి ఫైనల్‌గా దీనిపై మేకర్స్ బిగ్ అప్డేట్ అందించారు. ఒక గదాదండంతో డిజైన్ చేసిన సరికొత్త పోస్టర్‌తో ట్రైలర్ రివీల్ చేసారు. ఇది వరకు తమ పెద్దిని బ్యాట్‌తో చూసారు. ఈసారి మరోలా చూడబోతున్నారు అంటూ మార్చ్ 27 ఉదయం 9 గంటల 35 నిమిషాల సమయాన్ని ఖరారు చేసారు. సో ఈసారి కూడా మోత గట్టిగానే ఉంటుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే వృద్ధి సినిమాస్ ఏప్రిల్ 30న గ్రాండ్‌గా విడుదల చేయడానికి రంగం సిద్ధం చేస్తోంది.


## ఫస్ట్‌లుక్‌లో వాల్మీకి రామాయణం




భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టి పడేలా ఉన్న పోస్టర్ ప్రస్తుతం సినీప్రియు లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం."పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది" అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు.

చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నారు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## స్క్రీన్‌మీదకు 'ఆపరేషన్ సిందూర్'






'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి.. తదుపరి ప్రాజెక్ట్‌గా 'ఆపరేషన్ సిందూర్' టైటిల్‌ను ప్రకటించాడు. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్తాన్ పుస్తకం ఆధారంగా ఈ ప్రాజెక్టు తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా కథను రూపొందించారు. వాస్తవాలను క్లారిటీతో సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి సినిమాను నిర్మిస్తున్నారు.

## నవ్వించే.. 'పాపం ప్రతాప్'



'మసూద', 'పరేషాన్' 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్'వంటి వైవిధ్యమైన సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తిరువీర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పాపం ప్రతాప్'. ఏ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న చిత్రటీజర్‌ను యూనిట్ తాజాగా విడుదలచేసింది. ఒక సామాన్య మైన వ్యక్తి జీవితంలో ఎదురయ్యే వింతైన, వినోదాత్మకమైన సంఘటనల నేపథ్యంలో సినిమా సాగనుందని టీజర్ చూస్తే అర్థమవు తోంది. టైటిల్‌కు తగ్గట్టే హీరో 'ప్రతాప్'పడే కష్టాలు, చుట్టూ ఉన్న పరిస్థితులు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజసిద్ధమైన నటనతో ఆకట్టుకునే తిరువీర్, ఈ సినిమాలోనూ తనదైన మేనరిజమ్స్‌తో మరోసారి మెప్పించనున్నాడు. టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా మూడ్‌ను చక్కగా ఎలివేట్ చేశాయి. కేవలం వినోదం మాత్రమే కాకుండా, కథలో ఏదో బలమైన పాయింట్ ఉందనే సంకేతాన్ని టీజర్ ఇస్తోంది. ప్రస్తుతం అన్ని పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎస్‌పీ దుర్గ నరేష్ దర్శకత్వం వహిస్తుండగా.. రాకేష్‌రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మాదిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాయల్ రాధకృష్ణ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

## ఒకింత నవ్విస్తూ.. మరికొంత భయపెడుతూ...

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో యూత్‌లో క్రేజ్ సంపాదించుకున్న యంగ్ హీరో సంగీత్ శోభన్.. సోలో హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాకాస'. జీ స్టూడియోస్ సమర్పణలో,పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్ బుధవారం విడుదలైంది. మానస శర్మ దర్శకత్వం వహించిన సినిమా హారర్, కామెడీ, ఫాంటసీ అంశాల కలయికతో రూపొందింది. అమెరికానుంచి ఒక కుర్రాడు (సంగీత్ శోభన్) తన ఊరికి తిరిగి వచ్చినప్పుడు, అక్కడి ఒక పాడుబడ్డ కోట వెనుక ఉన్న మిస్టరీలో ఎలా చిక్కుకున్నాడనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. ఊరు మొత్తం కలిసి ఒక బ్రహ్మరాక్షసుడికి హీరోను బలి ఇవ్వాలని చూడటం, ఆ విపత్కర పరిస్థితుల నుంచి హీరో తన కామెడీ టైమింగ్‌తో ఎలా తప్పించుకున్నాడనేది సినిమాలో ప్రధానాకర్షణ. వెన్నెల కిశోర్, తనికెళ్ల భరణి, బ్రహ్మాజీ, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో నిర్మాతగా మంచి విజయాన్ని అందుకున్న నిహారిక, ఈ 'రాకాస'తో మరో హిట్ కొట్టాలని భావిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## 'నాగబంధం' రిలీజ్ డేట్ లాక్




అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'నాగబంధం' ఈ ఏడాది టాలీవుడ్ నుండి వస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్ సినిమా ప్రేమికుల్లో భారీ అంచ నాలను పెంచడమే కాకుండా సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించింది. ఈ క్రమంలోనే ప్రేక్షకులు ఎంతో ఆత్రు తగా ఎదురుచూస్తున్న సినిమా రిలీజ్ డేట్‌పై మేకర్స్ఆఫీషియల్ క్లారిటీ ఇచ్చా రు. మైథలాజికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న'నాగబంధం'జూలై 3న ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో థియేటర్లలో సందడి చేయనుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. విరాట్ కర్ణ, నభా నటేష్ మరియు ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సిని మాపై ఇప్పటికే ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ నెలకొంది. ఈ చిత్రంలో జగపతి బాబు, మురళీ శర్మ, జయప్రకాష్, బి.ఎస్.అవినాష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కిషోర్ అన్నపు రెడ్డి, నిశిత నాగిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడ క్షన్స్‌లో బిజీగా ఉంది. జునేదేకుమార్, అభి సంగీతాన్ని అందిస్తున్నారు. భారీ బడ్జెట్, విజువల్ ఎఫెక్ట్‌తో రూపొందు తున్న చిత్రం బాక్సాఫీస్‌వద్ద ఎలాంటి వసూళ్లను రాబట్టుకుంటుందో చూడాలి.